
Email : telanganaveenaoffcial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ


నిజం నిగ్గు తేలుద్దాం..

epaper.telanganaveena.com | సంపుటి :1 | సంచిక: 367 | హైదరాబాద్ | శనివారం | 21 -09 - 2024 | పేజీలు: 8 | రూ.3/-






## సింగరేణి కార్మికులకు బోనస్



● దసరాకు ముందే కార్మికుల కుటుంబాల్లో పండగ ● కార్మిక కుటుంబాలకు అందనున్న రూ.796 కోట్లు ● ఒక్కో కార్మికునికి రూ.1.90 లక్షలు ● తొలిసారిగా కాంట్రాక్ట్ కార్మికులకూ రూ.5 వేలు అందజేత: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**తెలంగాణవీణ/హైదరాబాద్, సెప్టెంబర్ 20:** సింగరేణి కార్మికులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీపి కబురు అందించారు. సింగరేణి కార్మిక కుటుంబాల్లో ఆనందం నింపడమే లక్ష్యంగా దసరాకు ముందే బోనస్ ప్రకటించారు. గతేడాది సింగరేణి సంస్థ ఉత్పత్తి, గడించిన లాభాల ఆధారంగా బోనస్‌ను ప్రకటించినట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. ఒక్కో కార్మికునికి రూ.1.90 లక్షలు, కాంట్రాక్ట్ కార్మికులకు రూ.5 వేలు చొప్పున బోనస్ ప్రకటించారు. రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన ప్రక్రియలో సింగరేణి కార్మికులు అగ్రభాగాన నిలిచారని, ఉద్యమాన్ని పతాక స్థాయికి తీసుకెళ్లడంతో గని కార్మికుల పాత్ర మరువలేనిదని ముఖ్యమంత్రి కొనియాడారు.

వివరాలు 2లో

## కాంగ్రెస్ అంటేనే అబద్ధం, మోసం



● తెలంగాణలో రుణమాఫీ చేయలేక పోతోంది ● కర్నాటకలో వినాయకుడిని జీపెక్కించారు ● టుక్డే..టుక్డే గ్యాంగ్ కాంగ్రెస్‌ను నడిపిస్తోంది ● మహారాష్ట్ర వార్ధాలో మోడీ ఘాటు విమర్శలు

**తెలంగాణవీణ/ముంబయి, 20:** కాంగ్రెస్ అంటేనే అబద్ధం, మోసం, నిజాయతీ లేకపోవడం అని ప్రధాని నరేంద్రమోదీ ఘాటుగా విమర్శించారు.తెలంగాణలో రుణమాఫీ చేస్తామని ఆ పార్టీ హామీ ఇచ్చి రైతుల నుంచి తప్పించుకొని తిరుగుతోందని మండిపడ్డారు. మహారాష్ట్రలోని వార్ధాలో జరిగిన కార్యక్రమంలో ప్రధాని నరేంద్రమోదీ మాట్లాడుతూ కాంగ్రెస్ నేతలపై తీవ్ర విమర్శలు చేశారు. దేశంలో అత్యంత అవినీతికరమైన కుటుంబం ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ రాజకుటుంబమే అని ప్రధాని తీవ్రంగా మండిపడ్డారు.అర్బన్ నక్సల్స్, తుక్డే తుక్డే గ్యాంగ్ కాంగ్రెస్‌ను నడిపిస్తోందని దుయ్యబట్టారు. ఇప్పుడున్నది గతంలోని కాంగ్రెస్ కాదని, ఆ పార్టీలో దేశభక్తి, స్ఫూర్తి పూర్తిగా తుడిచిపెట్టుకుపోయాయని అన్నారు. గణపతి ఉత్సవాలను కూడా ఆ పార్టీ వ్యతిరేకిస్తోందని మోదీ పునరుద్ఘాటించారు. నేటి కాంగ్రెస్ గణపతి పూజను కూడా అసహ్యించుకుంటోంది. స్వాతంత్ర్య పోరాట సమయంలో లోకమాన్య బాల గంగాధర్ తిలక్ నాయకత్వంలో దేశ ఐక్యతను పెంచడానికి

వివరాలు 2లో

## కౌలు రైతులను నిండా ముంచారు

● వారికి ఇచ్చిన హామీలపై మాట తప్పారు ● బిఆర్ఎస్ నేత కెటిఆర్ విమర్శలు



**తెలంగాణ వీణ/హైదరాబాద్, సెప్టెంబర్ 20:** రైతులకు, కౌలురైతులకు ఇద్దరికీ రైతుభరోసా ఇస్తామంటూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ఒట్టిదేనని తేలిపోయిందని బిఆర్ఎస్ ఆరోపిస్తోంది. ఇద్దరికీ ఇవ్వడం కుదరదని, ఎవరో ఒకరికి మాత్రమే రైతుభరోసా ఇస్తామని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కుండబద్దలు కొట్టిన విషయంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ సర్కార్‌పై కేటీఆర్ నిప్పులు చెరిగారు. ఓడ దాటేదాక ఓడ మల్లన్న, ఓడ దాటకా బోడి మల్లన్న అన్నటుంది కాంగ్రెస్ పాలనా అని తీవ్రంగా విమర్శించారు.

వివరాలు 2లో

## కాళేశ్వరంపై జస్టిస్ పీసీఘోష్ విచారణ

ప్రభుత్వం నుంచి వివరాలు కోరిన కమిషన్



**తెలంగాణ వీణ/హైదరాబాద్, సెప్టెంబర్ 20:** కాళేశ్వరంపై న్యాయ విచారణను జస్టిస్ పీసీఘోష్ కమిషన్ వేగవంతం చేసింది. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి మంత్రివర్గం చేసిన తీర్మానాలతో సహా క్యాబినెట్ రూల్‌బుక్ అందజేయాలని ప్రభుత్వాన్ని కమిషన్ కోరినట్లు విశ్వసనీయవర్గాల ద్వారా తెలిసింది. కాళేశ్వరం ప్రాజెక్టు క్వాలిటీ కంట్రోల్ విభాగంలో పనిచేసిన ఇంజినీర్ల వివరాలను నీటిపారుదలశాఖ కోరింది. 2015 నుంచి

వివరాలు 2లో

## నీట్ కౌన్సెలింగ్‌లో స్థానికత వ్యవహారం

తెలంగాణ విద్యార్థులకు సుప్రీంలో ఊరట




## హైడ్రాకు ఫుల్ పవర్స్!

కేబినెట్‌లో కీలక నిర్ణయం



**తెలంగాణ వీణ/హైదరాబాద్, సెప్టెంబర్ 20:**

తెలంగాణ సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గం సమావేశమైంది. కాగా, ఈ కేబినెట్ సమావేశంలో ప్రభుత్వం పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించి పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. కేబినెట్ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలపై మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి మీడియాతో మాట్లాడారు.ముఖ్యంగా హైడ్రాకు మిగిలిన శాఖలకు ఉండే పూర్తి స్వేచ్ఛ ఉంటుందని, ఈ మేరకు నిబంధనలను సడలించామని మంత్రి తెలిపారు. రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) దక్షిణ భాగం అలైన్‌మెంట్ ఖరారుకు ఆర్ అండ్ బీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఆధ్వర్యంలో 12 మందితో కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయిం చినట్లు తెలిపారు. ఇక కోఠి మహిళా, తెలుగు విశ్వవి ద్యాలయం, హ్యాండ్లూమ్ అండ్ టెక్స్ టైల్స్ యూనివర్సిటీలకు పేర్ల మార్పునకు తెలంగాణ కేబినెట్ తాజాగా ఆమోదం తెలిపిందని వివరించారు. **మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాలివే..** హైడ్రాకు చట్టబద్ధత కల్పిస్తూ కేబినెట్ నిర్ణయం.51 గ్రామ పంచాయతీలు హైడ్రా పరిధిలోకి వస్తా యని పేర్కొన్న కేబినెట్.ఆర్ఆర్ఆర్‌ను ఖరారు చేసేందుకు 12 మందితో కమిటీని ఏర్పాటు.ఆర్ఆర్ఆర్ కమిటీ కన్వీనర్‌గా ఆర్అండ్‌బీ ప్రిన్సిపల్ సెక్రటరీ. కోఠి మహిళా యూని వర్సిటీకి చాకలి ఐలమ్మ పేరు పెట్టాలని మంత్రివర్గం నిర్ణ యం. తెలుగు విశ్వవిద్యాలయానికి సురవరం ప్రతాప్ రెడ్డి పేరు పెట్టాలని మంత్రివర్గం నిర్ణయం.హ్యాండ్లూమ్ టెక్నాలజీ, ఇనిస్టిట్యూ ట్‌కు కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టాలని మంత్రి వర్గం నిర్ణ యం.సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇవ్వాలని నిర్ణయం. మనో హరాబాద్ మండలంలో లాజిస్టిక్ హబ్ కు కేబినెట్ ఆమో దం. ఎస్ఎల్బీసీ టన్నెల్ రివైజ్డ్ ఎస్టిమేట్ పనులకు కేబినెట్ ఆమోదం. టన్నెల్ పనులకు రూ.4637 కోట్లు కేటాయిస్తూ కేబినెట్ నిర్ణయం.

## జిల్లాల వారీగా కాంగ్రెస్ సమావేశాలు



**తెలంగాణవీణ/హైదరాబాద్,సెప్టెంబర్20:** తెలంగాణలో శనివారం నుంచి జిల్లాల వారిగా గాంధీ భవన్ లో ముఖ్య నాయకులతో సమావేశం కానున్నారు.టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్,ఇన్ ఛార్జి దీప్ దాస్ మున్షీ. జిల్లాల వారీగా సమావేశంలో డీసీసీ అధ్యక్షులు,మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, పాల్గొంటారు. ఇటీవల రాజకీయ పరిమాణాలు రైతు భరోసా, రుణమాఫీ,నామినేటెడ్ పోస్టుల భర్తీ, అమలు తదితర అంశాలపై ఈ సమావేశంలో చర్చించ నున్నట్లు తెలుస్తుంది. శనివారంఉదయం 11 గంటల కు నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు వరంగల్ జిల్లా, మధ్యాహ్నం రెండు గంటల నుంచి 4 గంటల వరకు కరీంనగర్ జిల్లా, 4 గంటల నుంచి 6 గంటల వరకు నిజామాబాద్ జిల్లా సమావే శాలు జరగనున్నాయి.

## ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 401 దరఖాస్తులు

**తెలంగాణ వీణ/హైదరాబాద్,సెప్టెంబర్20:** మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 401 దరఖాస్తులు అందాయి. రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 116, విద్యుత్ శాఖ సింగరేణి కు సంబంధించి 51, ఎస్సీ సంక్షేమంకు సంబంధించి 46, పంచాయతి రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ కు సంబంధించి 45, హోం శాఖ కు సంబంధించి 28 ఇతర శాఖలకు సంబంధించి 115 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డా.చిన్నారెడ్డి, ప్రజాపాలన ప్రత్యేక అధికారి శ్రీమతి దివ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్ని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్ కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

## దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిపై సీజే ధర్మాసనం విచారణ

**తెలంగాణవీణ/హైదరాబాద్,20:** దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిపై శుక్రవారం సీజే ధర్మాసనం విచారణ చేపట్టింది. దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్ 160 ఎకరాలుగా పేర్కొనడంపై ప్రియతమ్‌రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. గత రికార్డుల ప్రకారం ఎఫ్‌టీఎల్ పరిధి 65 ఎకరాలుగా ఉందని పిటిషన్‌లో పేర్కొన్నారు. విచారణను సోమవారానికి వాయిదా వేసిన సీజే ధర్మాసనం.. దీనిపై వివరణ ఇవ్వాలని రెవన్యూ, నీటిపారుదలశాఖ, హెచ్‌ఎండీఏకు నం నోటీసులు జారీ చేసింది.

## సిఎం సహాయనిధికి పలువురు విరాళాలు అందచేత

**తెలంగాణ వీణ/హైదరాబాద్,సెప్టెంబర్20:** వరద బాధితుల సహాయం కోసం ముఖ్యమంత్రి సహాయనిధికి దాతలు విరాళాలు అందిస్తున్నారు. ఇబ్రహీంపట్నంనకు చెందిన శ్రీ ఇందు గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ ఛైర్మన్ వెంకట్ రావు 10 లక్షల చెక్కును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి అందజేసారు. వరద బాధితుల సహాయం కోసం ముఖ్యమంత్రి సహాయనిధికి కోటి ఇరవై ఐదు లక్షల చెక్కును భాష్యం విద్యాసంస్థల చైర్మన్ రామకృష్ణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అందజేసారు. అలాగే వరద బాధితుల సహాయం కోసం ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.25 లక్షల చెక్కును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి జిఆర్టి జ్యువెలర్స్ అధినేత జితేందర్ అందజేసారు.

## 80 ఏళ్ల వృద్ధురాలిపై అత్యాచారం

**తెలంగాణ వీణ/హైదరాబాద్,20:** మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం జరిగింది. ఓ వృద్ధురాలిపై అత్యాచారం జరిగిన ఘటన శుక్రవారం ఆలస్యంగా వెలుగుచూసింది. మేడ్చల్ మండలం బండ మాదారం గ్రామానికి చెందిన 80 ఏళ్ల వృద్ధురాలిపై అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి అత్యాచారానికి పాల్పడ్డారు. గమనించిన స్థానికులు ఆ వృద్ధురాలిని వైద్య పరీక్షల నిమిత్తం 108 వాహనంలో ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ ఘటనకు సంబంధించి మరో ఇద్దరు యువకులు పరారీలో ఉండగా.. స్థానికులు ఓ వ్యక్తిని పట్టుకొని దేహశుద్ధి చేశారు. అనంతరం పోలీసులకు అప్పగించారు. పరారీలో ఉన్న ఇద్దరు యువకులు అత్యాచారానికి పాల్పడినట్లు అనుమానాలు వ్యక్తమవు తున్నాయి. అదే కోణంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు మేడ్చల్ పోలీసులు తెలిపారు.

## లోయలోకి జారిపడ్డ బస్సు

### - ముగ్గురు జవాన్ల మృతి

**తెలంగాణ వీణ/శ్రీనగర్,సెప్టెంబర్ 20:** జమ్మూకశ్మీర్ లోని బుద్గాం జిల్లాలో శుక్రవారం నాడు ఘోర బస్సు ప్రమాదం చోటుచేసుకుంది. పుల్వామా నుంచి బుద్గాం వెళ్తున్న బస్సు ప్రమాదవశాత్తూ కింద నున్న లోయలోకి జారిపడటంతో అందులో ప్రయాణిస్తున్న ముగ్గురు సరిహద్దు భద్రతా దళ జవాన్లు మృతి చెందారు. మరో 26 మంది గాయపడ్డారు. రెండో విడత అసెంబ్లీ ఎన్నికల సన్నాహకాల్లో భాగంగా బస్సులో వీరం తా వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్టు తెలిసింది.

## సింగరేణి కార్మికులకు బోనస్

(మొదటి పేజీ తరువాయి)

అనంతరం సింగరేణి లాభాలు, విస్తరణ.. బోనస్‌కు సంబంధించిన వివరాలను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విలేకరులకు వివరించారు. ప్రాష్టానికే తలమానికంగా ఉన్న సింగరేణి సంస్థ రాష్ట్రంలోని విద్యుదుత్పత్తి కేంద్రాలతో పాటు ఇతర సంస్థలకు బొగ్గు సరఫరా చేయడంతో పాటు ఇతర రాష్ట్రాలకు బొగ్గు ఎగుమతి చేస్తోంది. సింగరేణి కార్మికుల శ్రమతో 2023-24 సంవత్సరంలో సంస్థకు మొత్తంగా రూ.4,701 కోట్ల ఆదాయం సమకూరింది. ఇందులో సంస్థ విస్తరణ, పెట్టుబడులకు రూ.2,289 కోట్లు కేటాయించగా మిగిలినవి రూ.2,412 కోట్లు. ఇందులో మూడో వంతు రూ.796 కోట్లను కార్మికులకు బోనస్‌గా ప్రకటిస్తున్నాం. సింగరేణిలో మొత్తం 41,387 మంది శాశ్వత కార్మికులు, ఉద్యోగులు ఉన్నారు. ఒకొక్కరికి బోనస్ కింద రూ.1.90 లక్షలు అందించనున్నాం. గతేడాది సింగరేణి కార్మిలకు అందిన బోనస్ రూ.1.70 లక్షలు మాత్రమే. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది ఒకొక్కరికి అదనంగా అందుతున్న మొత్తం రూ.20 వేలు. **కాంట్రాక్ట్ కార్మికులకూ...** సింగరేణి సంస్థ చరిత్రలోనే తొలిసారిగా కాంట్రాక్ట్ కార్మికులకూ రాష్ట్ర ప్రభుత్వం బోనస్ ప్రకటించింది. సంస్థలో 25 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులు పని చేస్తున్నారు. వారందరికీ తొలిసారిగా రూ.5 వేల బోనస్‌ను అందజేస్తున్నట్లు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. దసరా పండగకు ముందే ఈ మొత్తాన్ని వారికి అందజేయనున్నట్లు ఆయన చెప్పారు. **విస్తరణే లక్ష్యంగా....** సింగరేణి సంస్థ ఆర్జించిన లాభాలను భవిష్యత్ అవసరాలకు తగినట్లు పెట్టుబడులు పెట్టాలని నిర్ణయించామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. దాని ప్రకారం.. లిలి సోలార్ విద్యుదుత్పత్తి కేంద్రాన్ని 1000 మెగావాట్లకు విస్తరించడం, రామగుండంలో 500 మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ ప్లాంట్ నిర్మాణం, జైపూర్‌లోని ప్రస్తుత థర్మల్ విద్యుదుత్పత్తి కేంద్రంలో మరో 1ఐ800 మెగావాట్ల సామర్థ్యం కల మరో థర్మల్ విద్యుదుత్పత్తి కేంద్రం, రామగుండంలో టీఎస్ జెన్ కో ఆధ్వర్యంలో మరో 1ఐ800 మెగావాట్ల థర్మల్ విద్యుదుత్పత్తి కేంద్రం, ఒడిశాలోని నైనీ బ్లాక్‌పైన (పిట్‌హెడ్) 2,400 మెగావాట్ల సామర్థ్యం కలిగిన సూపర్ క్రిటికల్ థర్మల్ విద్యుదుత్పత్తి కేంద్రం ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు ఉప ముఖ్యమంత్రి తెలిపారు. సంస్థ పరిధిలోని వీకే ఓపెన్ కాస్ట్, గోలేటీ, నైనీ ఓసీలను ప్రారంభిస్తామని, సింగరేణి కార్మికులు, ఉద్యోగుల పిల్లల కోసం నూతన రెసిడెన్షియల్ పాఠశాలలు, ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, ఏరియా ఆసుపత్రుల ఆధునికీకరణతో పాటు హైదరాబాద్‌లో మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని ఉప ముఖ్యమంత్రి వెల్లడించారు. విలేకరుల సమావేశంలో మంత్రులు ఉత్తమ్, దామోదర్ రాజనరసింహ, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, జహీరాబాద్ ఎంపీ సురేశ్ షెట్కార్, సింగరేణి ప్రాంత ఎమ్మెల్యేలు గడ్డం వినోద్, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, ప్రేమ్‌సాగర్‌రావు, సింగరేణి ఎండీ బలరాం, కార్మిక సంఘా ల నాయకులు వాసిరెడ్డి సీతారామయ్య, జనక్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అంటేనే అబద్ధం, మోసం

(మొదటి పేజీ తరువాయి)

గణపతి ఉత్సవాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో అన్ని ప్రాంతాల, వర్గాల ప్రజలు కలిసి పాల్గొంటారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం వినాయకుడి విగ్రహాన్ని పోలీసు జీపులో ఎక్కించి, అవమానించిన ఘటన మీ అందరికీ తెలుసు. ప్రజలు పూజించిన దేవుని విగ్రహాన్ని పోలీసు వ్యాన్‌లో బంధించారు. ఈ విషయంపై కాంగ్రెస్ మిత్రపక్షాలు కూడా మౌనంగా ఉండడం నాకు ఆశ్చర్యం కలిగిస్తోంది. కాబట్టి మనమంతా ఏకమై కాంగ్రెస్ చేస్తున్న పాపాలకు తగిన బుద్ధి చెప్పాలని మోదీ అన్నారు. నేటి కాంగ్రెస్‌లో దేశభక్తి స్ఫూర్తి చచ్చిపోయి, ద్వేషం అనే దెయ్యం ప్రవేశించిందని మోదీ దుయ్యబట్టారు. కర్ణాటక, తెలంగాణలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను కష్టాల్లోకి నెట్టేస్తోందని అన్నారు. విదేశాలకు వెళ్లి దేశానికి వ్యతిరేకంగా మాట్లాడుతూ భరతమాతను, దేశ సంస్కృతిని అవమానిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## కౌలు రైతులను నిండా ముంచారు

(మొదటి పేజీ తరువాయి)

అరచేతిలో బెల్లం పెట్టి మోచేతిని నాకిస్తున్నారు ఇప్పుడు. రైతు భరోసా, రుణమాఫీ పై ఎన్నికల వేల బీరాలు పలికి ముఖ్యమంత్రి ఇప్పుడు నేల చూపులు చూస్తున్నాడని ధ్వజమెత్తారు కేటీఆర్. ÷ూజాగా రైతు భరోసాపై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల ఢిల్లీ వేదికగా చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రైతన్నలను అయోమయానికి గురిచేస్తున్నాయి. కౌలు రైతులకు రైతు భరోసా ఇవ్వలేమని కుండా బద్దలు కొట్టాడు. కౌలు రైతులను నమ్మించి తడి గుడ్డతో గొంతు కోసింది కాంగ్రెస్ ప్రభుత్వం. మొన్న రుణమాఫీ పేరిట మోసం చేశారు. నిన్న వానాకాలం పెట్టుబడి సాయం ఎగ్గొట్టారు. నేడు కౌలు రైతుకు భరోసా ఇవ్వలేమని చేతులెత్తేస్తారా..? అంటూ కాంగ్రెస్‌ను కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో చెప్పిందేంటి..? చేస్తున్నదేంటి..? 420 హామీల్లో ఒక్కో వాగ్దానాన్ని సీఎం పాతరేస్తున్నారు..? చేతకానప్పుడు హామీలు ఇవ్వడమెందుకు..? అధికారంలోకి రాగానే మాటతప్పడ మెందుకు..? ఇది ముమ్మాటికీ మోసం.. నయవంచన.. తెలంగాణ రైతులు దేన్నైనా క్షమిస్తారు కానీ? నమ్మించి ద్రోహం చేస్తే ఎట్టిపరిస్థితుల్లో క్షమించరు. గద్దెనెక్కాక గొంతు కోసిన వారిని అస్సలు వదిలి పెట్టరు. ఈ వెన్నుపోటుకు ముఖ్యమంత్రి మూల్యం చెల్లించుకోక తప్పదు అని కేటీఆర్ హెచ్చరించారు.

## కాళేశ్వరంపై ప్రభుత్వం కట్టుకథలు

### - నిండుకుండలా మల్లన్న సాగర్: హరీష్ రావు



**తెలంగాణ వీణ/హైదరాబాద్, సెప్టెంబర్ 20 :** కాళేశ్వరం డిజైనింగ్ సరిగా లేదని, అందుకే మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోయిందని కాంగ్రెస్ నేతలు చేస్తున్న విమర్శలపై బీఆర్ఎస్ పార్టీనేత, మాజీ మంత్రి హరీశ్‌రావు మరోసారి మండిపడ్డారు. నిండుకుండలా ఉన్న మల్లన్న సాగర్‌ను చూస్తుంటే తనకు కడుపు నిండిన అనుభూతి కలుగుతున్నదని ఆయన అన్నారు. మల్లన్న సాగర్ నిండుగా ఒక సముద్రంలా కనబడుతున్నదని ఆనందం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకులు కాళేశ్వరం ప్రాజెక్టుపై అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని హరీశ్‌రావు విమర్శించారు. కాళేశ్వరం కొట్టుకపోయిందని అబద్దాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. నిజంగా కాళేశ్వరం ప్రాజెక్టు కొట్టుకపోతే మల్లన్న సాగర్‌లోకి 21 టీఎంసీల నీళ్లు ఎట్ల వచ్చినయని ఆయన ప్రశ్నించారు. కాగా మల్లన్నసాగర్ జలాశయాన్ని పార్టీ కార్యకర్తలతో కలసి పరిశీలించారు. అయితే అక్కడికి వెళ్లిన మాజీ మంత్రి హరీశ్‌రావును, ఇతర బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అడుగడుగునా అడ్డుకున్నారు.

## నీట్ కౌన్సెలింగ్‌లో స్థానికత వ్యవహారం




**తెలంగాణ వీణ/హైదరాబాద్, సెప్టెంబర్20:** నీట్ కౌన్సెలింగ్‌లో స్థానికత వ్యవహారంలో తెలంగాణ విద్యార్థులకు ఊరట లభించింది. హైకోర్టును ఆశ్రయించిన విద్యార్థులు కౌన్సెలింగ్‌కు హాజరయ్యేందుకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకారం తెలిపింది. కౌన్సెలింగ్ సమయం అతి తక్కువగా ఉండటంతో ఈ ఒక్కసారికి అవకాశం ఇవ్వాలని నిర్ణయించినట్లు పేర్కొంది. ఈ మేరకు సుప్రీంకోర్టుకు తెలంగాణ ప్రభుత్వం తెలిపింది. స్థానికత వ్యవహారంపై హైకోర్టు తీర్పును రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. ఈ పిటిషన్‌పై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం విచారణ జరిపింది. ఈ ఒక్కసారికి హైకోర్టును ఆశ్రయించిన విద్యార్థులకు అవకాశం ఇవ్వనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం తరఫు న్యాయవాదులు తెలిపారు. స్థానికతను నిర్ధరిస్తూ నాలుగు రాజ్యాంగ ధర్మాసనాల తీర్పులు ఉన్నాయని గుర్తు చేశారు. అన్ని తీర్పులు స్పష్టంగా ఉన్నా.. మళ్లీ కోర్టును ఆశ్రయించారన్నారు. ఆ వాదనతో విద్యార్థుల తరఫు న్యాయవాది విభేదించారు. కేవలం రెండు, మూడేళ్ల చదువుల కోసం రాష్ట్రానికి దూరంగా ఉంటే స్థానికతను దూరం చేయకూడదని వాదించారు. మెరిట్స్‌లోకి వెళ్లేంత సమయం ఇప్పుడు లేదని.. రాష్ట్ర ప్రభుత్వ అభిప్రాయం చెప్పాలని సీజేఐ సూచించారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం తరఫు న్యాయవాది స్పందిస్తూ విద్యార్థుల భవిష్యత్, ప్రస్తుత సమయాభావం కారణంగా కౌన్సెలింగ్‌కు అనుమతించాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. తదుపరి విచారణకు ప్రతివాదులందరికీ ధర్మాసనం నోటీసులు జారీ చేసింది. మూడు వారాల్లో సమాధానం చెప్పాలని ఆదేశించింది. రాష్ట్ర ప్రభుత్వం అంగీకారం తెలిపినందున హైకోర్టును ఆశ్రయించిన విద్యార్థులు నీట్ కౌన్సెలింగ్‌కు హారయ్యేందుకు అవకాశం కల్పిస్తూ సుప్రీంకోర్టు ధర్మాసనం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

## కులగణనపై రేపు అఖిలపక్ష సమావేశం



**తెలంగాణ వీణ/హైదరాబాద్, సెప్టెంబర్20:** కులగణనను సత్వరమే చేపట్టి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచాలని డిమాండ్ చేస్తూ హోటల్ అశోకాలో ఆదివారం అఖిలపక్ష పార్టీలు, కుల, బీసీ సంఘాలతో సదస్సు నిర్వహించనున్నారు. ఈ మేరకు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య, జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో వెల్లడించారు.బీసీ రిజర్వేషన్లు పెంచాలని, పార్లమెంట్‌లో బీసీ బిల్లు పెట్టి చట్టసభల్లోనూ 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2 లక్షలు, కేంద్రంలో ఖాళీగా ఉన్న 16 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలనే డిమాండ్లపై చర్చించనున్నట్టు వెల్లడించారు. కార్యక్రమానికి అన్ని పార్టీలు, బీసీ కుల, ఉద్యోగ సంఘాల నాయకులు తరలిరావాలని పిలుపునిచ్చారు.

## కాళేశ్వరంపై జస్టిస్ పీసీఘోష్ విచారణ

(మొదటి పేజీ తరువాయి)

ఇప్పటివరకు పనిచేసిన చీఫ్ ఇంజినీర్లు, ఎస్‌ఈలు, ఈఈ, డీఈఈ, ఏఈఈ, ఏఈల వివరాలను వెంటనే ఇవ్వాలని ఈఎన్‌సీ(పరిపాలన)కి సూచించింది. ఈ మేరకు నీటిపారుదలశాఖ అదనపు కార్యదర్శి ఎన్.శంకర్ ఆదేశాలు జారీ చేశారు. మేడిగడ్డపై విజిలెన్స్ నివేదిక నేపథ్యంలో ఈ వివరాలు అడిగినట్లు తెలిసింది. కాళేశ్వరంలో భాగంగా నిర్మించిన మేడిగడ్డ బ్యారేజీలో ఓ బ్లాక్ కుంగడం, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలలో సీపేజీ నేపథ్యంలో ప్రభుత్వం న్యాయవిచారణకు ఆదేశించిన విషయం విదితమే. దీనిపై విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఘోష్.. ఇందులో భాగస్వాములైన ఇంజినీర్లు, అధికారులను విచారించి అఫిడవిట్లు తీసుకుని, వాటి ఆధారంగా క్రాస్ ఎగ్జామినేషన్ చేపట్టారు. తెలంగాణ ఇంజినీరింగ్ రీసెర్చి ల్యాబొరేటరీకి చెందిన ఆరుగురు అధికారులను శుక్రవారం క్రాస్ ఎగ్జామినేషన్ చేయనున్నారు. మరోవైపు కీలకమైన వివరాల సేకరణలో కమిషన్ నిమగ్నమైనట్లు తెలిసింది. డాక్టర్ బీఆర్అంబేడ్కర్ ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును పునరాకృతి ద్వారా కాళేశ్వరం ప్రాజెక్టును చేపట్టడంతో పాటు ప్రాణహిత ప్రాజెక్టును ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు పరిమితం చేసిన విషయం తెలిసిందే. ఇందుకు సంబంధించి మంత్రివర్గం చేసిన తీర్మానాల వివరాలను కోరినట్లు తెలిసింది. దీంతోపాటు మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పనులకు సంబంధించి కూడా తీర్మానాలను కోరినట్లు అత్యంత విశ్వసనీయవర్గాల ద్వారా తెలిసింది. అయితే దీనిపై తమకు సమాచారం లేదని నీటిపారుదలశాఖ వర్గాలు తెలిపాయి. మరోవైపు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ తుది నివేదిక త్వరగా అందేలా చూడటంతో పాటు, గతంలో నీటిపారుదలశాఖ నుంచి కోరిన సమాచారం కూడా ఇవ్వాలని కమిషన్ కోరినట్లు తెలిసింది. జస్టిస్ ఘోష్ నీటిపారుదలశాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జాతో సమావేశమయ్యారు. నీటిపారుదలశాఖ నుంచి రావలసిన సమాచారం గురించి చర్చకు వచ్చినట్లు తెలిసింది. రాష్ట్ర ప్రభుత్వం అన్ని రికార్డులను అందజేయాలని రెండు నెలల కిందట కమిషన్ కోరిందని, దీనిపై నీటిపారుదలశాఖ కార్యదర్శి ఇంజినీర్ ఇన్ చీఫ్‌కు లేఖ రాసి సమాచారం ఇమ్మన్నట్లు సమాచారం అందింది తప్ప, కోరిన వివరాలు ఇప్పటివరకు అందించలేదని కూడా కమిషన్ ప్రభుత్వం దృష్టికి తెచ్చినట్లు తెలియవచ్చింది. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ జనరల్‌కు కూడా తాజాగా ఓ లేఖ రాసినట్లు సమాచారం. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ మేడిగడ్డతో పాటు అన్నారం, సుందిళ్ల కూడా విచారణ పూర్తిచేసి నివేదిక ఇవ్వాలని కోరగా ఇప్పటివరకు రాలేదని పేర్కొన్నట్లు తెలిసింది. కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణానికి సంబంధించి జరిగిన అక్రమాలు, ప్రభుత్వ నిధుల దుర్వినియోగం ఇలా అన్ని అంశాలపైన ఉన్న రికార్డులన్నీ అందజేయాలని కూడా ప్రభుత్వాన్ని కోరినట్లు సమాచారం. విచారణలో భాగంగా సుమారు 65 మంది న్యాయవిచారణ కమిషన్ ఎదుట అఫిడవిట్లు దాఖలు చేశారు. ఇందులో ఇంజినీర్లతో పాటు ఐఏఎస్ అధికారులు, గుత్తేదారులు ఉన్నారు. మాజీ సీఎస్ సోమేశ్‌కుమార్ కూడా ఇటీవల అఫిడవిట్ ఇచ్చినట్లు తెలిసింది. వీరందరినీ క్రాస్ ఎగ్జామినేషన్‌కు పిలవనున్నట్లు తెలిసింది. వీరు ఎక్కువమంది ఉన్న నేపథ్యంలో కమిషన్ ఓ న్యాయవాదిని కూడా నియమించుకొనే ఆలోచనతో ఉన్నట్లు సమాచారం.

## శ్రీవారి లడ్డూ ప్రసాదంలో అపచారం

### - సిబిఐ విచారణకు విహెచ్ డిమాండ్



**తెలంగాణ వీణ/హైదరాబాద్, సెప్టెంబర్20:** తిరుమల శ్రీవారి లడ్డూలో నాసిరకం నెయ్యి వాడి హిందువుల మనోభావాలు దెబ్బతీసారని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు మండిపడ్డారు. ఇంతకన్నా దారునం లేదని అన్నారు. ఇది స్వామిని అవమానించడమే అన్నారు. గాంధీ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రసాదంలో పంది, చేప కొవ్వు వాడినట్లు తేలిందన్నారు. నెయ్యి సరఫరాను రెగ్యులర్ కాంట్రాక్టర్‌కు కాకుండా కొత్త వాళ్లకు ఎందుకు ఇచ్చారని ప్రశ్నించారు. దీనిపై సీబీఐ విచారణ చేయాలని డిమాండ్ చేశారు. వైకాపా ప్రభుత్వం ఇంత దారుణానికి ఒడిగడుతుందని అనుకోలేదన్నారు. కల్తీ నెయ్యి వాడిన వాళ్లను దేవుడు కూడా క్షమించడని పేర్కొన్నారు. వెంటనే ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా సీబీఐ విచారణకు ఆదేశాలు జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై భక్తులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని తెలిపారు. దేవుడికి అన్యాయం జరిగిందని.. ఏ పార్టీ అయినా విచారణ జరగాల్సిందేనని చెప్పారు.

తెలంగాణవీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
8328209811

# సొంతభూముల చుట్టూ ట్రిపుల్ ఆర్

- అక్రమాలకు తెరలేపిన సిఎం రేవంత్
- అలైన్ మెంట్ మార్పుతో భూదందాలకు తెర
- మాజీమంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి విమర్శలు

**తెలంగాణ వీణ/హైదరాబాద్,సెప్టెంబర్20:** రీజనల్ రింగ్ రోడ్డు దక్షిణ భాగం అలైన్ మెంట్ మార్పుతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం భూ దందాలకు తెరతీస్తుందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఆరోపించారు. రైతుల నుంచి అక్రమంగా భూములు లాక్కుంటూ అరాచకాలకు పాల్పడుతున్నారని ఆయన తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. దీనిపై సీబీఐ విచారణ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయన శుక్రవారం తెలంగాణ భవన్ లో మీడియా సమావేశం ఏర్పాటు చేసి పలు కీలక విషయాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'రీజినల్ రింగ్ రోడ్ దక్షిణభాగం అలైన్ మెంట్ మార్పుతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం భూదందాలకు తెరలేపుతోంది. కేంద్ర నిధులతో చేయాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కేసీఆర్ ఒప్పించారు. ట్రిపుల్ ఆర్ ఉత్తర భాగం అలైన్ మెంట్ ఆమోదం పొందింది. ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేదు. దక్షిణ భాగం అలైన్ మెంట్ కూడా గతంలోనే ఖరారు చేశారు. ఆమోదముద్ర పొందాల్సి ఉంది. స్వలాభం ఉందా లేదా అని కాంగ్రెస్ ప్రభుత్వం తొమ్మిది నెలల్లో చూసుకొంది. స్వలాభం కోసం రీజినల్ రింగ్ రోడ్ అలైన్ మెంట్ మారుస్తూ పేదల భూముల్లో నుంచి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు. దక్షిణ భాగం భూసేకరణ, రోడ్డు కోసం రాష్ట్రం రూ.2500 కోట్లు, కేంద్రం రూ.12,500 కోట్లు ఖర్చు పెట్టాలి. కాంగ్రెస్ నేతల భూములు ఉన్న వైపు అలైన్ మెంట్ మారుస్తున్నారు. సాగర్ రోడ్ లో గొల్లపల్లి గ్రామం నుంచి కర్మపల్లి గ్రామానికి 2కి.మి, శ్రీశైలం రోడ్డులో కాటన్ మిల్ నుండి అమన్ గల్ దాటి దాదాపు నాలుగు కిలోమీటర్లు దూరానికి మార్చారని అన్నారు. ఫోర్త్ సిటీ సౌలభ్యం కోసం అలైన్ మెంట్ మారుస్తున్నా మంటూ ప్రభుత్వ పెద్దలు చెబుతున్నారని ప్రశాంత్ రెడ్డి అన్నారు. ఫోర్త్ సిటీ, పాత అలైన్ మెంట్ మధ్య దూరం 10 కిలో మీటర్లు ఉంటే కొత్త అలైన్ మెంట్ మధ్య దూరం 12 కిలో మీటర్లు అయిందన్నారు. అలైన్ మెంట్ మార్పుతో ఫోర్త్ సిటీకి దూరమైం దన్నారు. అమన్ గల్ వద్ద 400 ఎకరాల కుందారం భూములను పేదలు సాగు చేసుకుంటున్నారు. రాజ వంశీయులతో బేరం చేసుకొని పేదలను వెల్లగొట్టి కాంగ్రెస్ నేతలు భూములు ఆక్రమిస్తున్నారు. అక్కడ బిగ్ బ్రదర్స్ పేర్లు చెబుతున్నారని ప్రశాంత్ రెడ్డి అన్నారు.జనవరి నుంచే పేద రైతుల నుంచి కబ్జా రద్దు ఒప్పందాలు చేసుకుంటూ భూములు లాక్కుంటున్నారు. కబ్జా రద్దు ఒప్పందం మొదటిసారి చూస్తున్నామన్నారు. అలైన్ మెంట్ మాటి కాంగ్రెస్ ఎమ్మెల్యే గ్రామం మీదుగా ఎలా వెళ్తోంది? మాడుగుల గ్రామం సీఎం బంధువులది, అక్కడ ఏం జరుగుతోంది? చేవెళ్ల మార్గంలో అంగడి చి÷-టటెంపల్లి నుంచి ఐదు కిలోమీటర్లు జరిగి మన్నెగూడ క్రాస్ రోడ్స్ కు మార్చారని ఎమ్మెల్యే అన్నారు.మన్నె గూడ సమీపంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే, మాజీ ఎంపీ, మాజీ మంత్రి, కాంగ్రెస్ నేతల భూములు ఉన్నాయని ప్రజలు చెప్తున్నారు. బిగ్ బ్రదర్స్ భూములు సేకరించి పెట్టుకున్నారని అంటున్నారు. ట్రిపుల్ ఆర్ దక్షిణ భాగంలో నాలుగు చోట్ల అలైన్ మెంట్ మార్చడం వెనకాల మతలబు ఏమిటని ప్రశ్నించారు. కాంగ్రెస్ నేతల భూములు ఉన్న వైపు అలైన్ మెంట్ మారుస్తున్నారు. ఇందులో బిగ్ బ్రదర్స్ హస్తం ఉంది. మాడుగుల గ్రామం లో సీఎం బంధువుల భూములు ఉన్నా యి. ఎందుకోసం అలైన్ మెంట్ మారుస్తున్నారో స్పష్టంగా అర్థం అవుతోంది. అలైన్ మెంట్ మార్పు పై శ్వేత పత్రం విడుదల చేయాలి. మొదటి అలైన్ మెంట్ తో ఎలాంటి గొడవ లేదు. ఇప్పుడు అందరూ ఇబ్బంది పడుతున్నారు. అలైన్ మెంట్ మారుస్తూ పోతే కేంద్రం ప్రాజెక్టు టేకప్ చేయకపోవచ్చు కూడా అని ప్రశాంత్ రెడ్డి అనుమానం వ్యక్తం చేశారు.



కేంద్రం చేయకపో యినా సరే రోడ్డు మా భూముల గుండా పోవాల్సిందే అని కాంగ్రెస్ నేతలు అంటున్నారు. తెలంగాణ పై 12500 కోట్ల అప్పుల భారం వేసి, ప్రజల్ని అప్పుల ఊబిలోకి నెట్టైనా సరే ప్రపంచబ్యాంకు నిధులతో చేపట్టాలని భావిస్తున్నారని ప్రశాంత్ రెడ్డి అన్నారు. కుట్రగేట్ అనే ప్రాంతంలో ఆఫీస్ ఏర్పాటు చేసుకొని మరి ఈ భూములు లాక్కునే కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. పాత అలైన్ మెంట్ కొనసాగించాలని డిమాండ్ చేశారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కూడా జోక్యం చేసుకొని పేదలు, గిరిజనుల బాధలు అర్థం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం మార్చాలని అనుకుంటే పూర్తి పారదర్శకంగా, పేదలకు మంచి పరిహారం ఇచ్చి చేయాలని డిమాండ్ చేశారు. అలైన్ మెంట్ మార్పు వ్యవహారంపై సీబీఐ విచారణ కోరాలన్నారు. సీబీఐ విచారణ చేయకపోతే కాంగ్రెస్, భాజపా ఒక్కటే అని భావించాల్సి వస్తుందని వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు.

# చిరంజీవికి అక్కినేని అవార్డు

- అక్కినేని శతజయంతి వేడుకల్లో నాగార్జున ప్రకటన

**తెలంగాణ వీణ/హైదరాబాద్,సెప్టెంబర్20:** 2024గానూ ఏయన్నార్ జాతీయ అవార్డును చిరంజీవికి ఇవ్వనున్నట్టు నటుడు నాగార్జున ప్రకటించారు. అక్టోబరు 28న పురస్కారం ప్రదానం చేయనున్నట్టు తెలిపారు. ఆ వేడుకకు బాలీవుడ్ నటుడు అమితాబ్ బచ్చన్ ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు. తన తండ్రి అక్కినేని నాగేశ్వరరావు శత జయంతిని పురస్కరించుకుని ఆర్కే సినీ ప్లెక్స్‌లో నిర్వహించిన వేడుకలో నాగార్జున మాట్లాడారు. ఏయన్నార్ నవ్వుతూ తమకు జీవిత పాఠాలు నేర్పించారన్నారు. ఈ వేడుకలో అక్కినేని కుటుంబ సభ్యులు, దర్శకుడు రాఘవేంద్రరావు, నటుడు మురళీ మోహన్ తదితరులు పాల్గొన్నారు. 'నాన్న పేరు తలచుకుంటే మాకు చిరునవ్వు వస్తుంది. ఆయన నటించిన చిత్రాలు మళ్లీ మీ ముందుకొస్తున్నాయి. నవంబరులో నిర్వహించ నున్న 'ఇఫి' వేడుకలో నాన్న సినీ ప్రయాణంపై వీడియో ప్రదర్శిం చనున్నారు. నాన్నతో పాటు దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత లు రాజ్ కపూర్ తదితరులపైనా స్పెషల్ వీడియోలు క్రియేట్ చేస్తున్నారు. చాలామంది అభిమానులు రక్తదానం చేయడం, ఆశ్రమాల్లో వృద్ధులకు భోజనం పెట్టడం చాలా సంతోషంగా ఉంది. మీ ఆదరణ ఎప్పటికీ మర్చిపోలేనిది. అవార్డు ఇవ్వను న్నామని చిరంజీవికి చెప్పగానే ఆయన ఎమోషనల్ అయ్యారు. దీనికంటే పెద్ద అవార్డు లేదన్నారని పేర్కొన్నారు. అక్కినేని, తమ కుటుంబాలు వేరు కాదని రాఘవేంద్రరావు అన్నారు. హైదరాబాద్‌కు తలమానికమైన అన్నపూర్ణ స్టూడియోస్‌ను ఏర్పాటు చేసి ఎంతో మందికి ఏయన్నార్ ఉపాధినిచ్చారంటూ కొనియాడారు. నాగేశ్వరరావు- నాగార్జున కలిసి పనిచేయడం అదృష్టమంటూ.. 'శ్రీరామదాసు'లో తండ్రీకొడుకులు ఒకరికొకరు నమస్కారం చేసుకునే సన్నివేశం వెనుక అంతరార్థం వివరించారు. విద్యార్థి దశ నుంచే తాను ఏయన్నార్ అభిమానని మురళీ మోహన్ చెప్పారు. నాగేశ్వరరావు- సావిత్రి కలిసి నటించిన సినిమాలను ఫస్ట్ డే ఫస్ట్ షోతోపాటు నాలుగైదు సార్లయినా చూసేవాడినని నాటి రోజులు గుర్తు చేసుకున్నారు. అక్కినేని ఆటోగ్రాఫ్ తీసుకోగలనా అని అనుకున్నానని, అలాంటిది తనకు ఆయనతో కలిసి పలు సినిమాల్లో నటించే అవకాశం దక్కడం అదృష్టమన్నారు. ఏయన్నార్ శత జయంతిని పురస్కరించుకుని తపాలా శాఖ స్టాంప్ విడుదల చేసింది. వేడుకలో చీఫ్ పోస్ట్ మాస్టర్ ఇన్ జనరల్ డా. పీవీయస్ రెడ్డి ఆవిష్కరించారు. దివంగత దర్శకుడు బాపు గీసిన చిత్రంతో స్టాంప్‌ను తయారు చేశారు.

# 15 ఏళ్లు దాటిన వాహనాలకు రోడ్లపైకి నో పర్మిషన్
## జనవరి నుంచి అమలుకు రేవంత్ సర్కార్ ప్లాన్...

**తెలంగాణ వీణ/హైదరాబాద్, సెప్టెంబర్ 20 :** కాలుష్యానికి కారణమయ్యే వాహనాలను స్క్రాప్ చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం భావిస్తోంది. 2025 జనవరి ఒక్కటి నుంచి 15 ఏళ్లు లేదా అంతకంటే ఎక్కువ కాలం ఉన్న వాహనాలను, ఫిట్ నెస్ పరీక్షల్లో ఫెయిలైన వాహనాలను రోడ్లపైకి అనుమతించరు. లేదా ఇలాంటి వాహనాలను రిజిస్ట్రేషన్ కూడా చేయవద్దని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.**వాహనాలకు ఫిట్ నెస్ పరీక్షలు....** ఫిట్ నెస్ పరీక్షల్లో పాసైన వాహనాలు గ్రీన్ ట్యాక్స్ చెల్లిస్తే మరో మూడు నుంచి ఐదు ఏళ్ల పాటు పనిచేసేందుకు అనుమతిస్తారు. అయితే 15 ఏళ్లు దాటిన ప్రభుత్వ వాహనాలను కూడా స్క్రాప్ చేయనున్నారు. ఇలాంటి వాహనాలను ప్రభుత్వ శాఖల్లో పది వేలు ఉన్నాయి. దిల్లీలో మాత్రమే ప్రస్తుతం 15 ఏళ్లు దాటిన వాహనాలను రోడ్లపైకి అనుమతించడం లేదు. కర్ణాటక, మహారాష్ట్ర, ఉత్తర్ ప్రదేశ్, రాజస్థాన్ సహా ఇతర రాష్ట్రాలు ప్రతిపాదించిన విధానాలను తెలంగాణలో కూడా అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. **గ్రేటర్ లో ఇరవై లక్షల వాహనాలు....** తెలంగాణలో15 ఏళ్లు దాటిన వాహనాలు 30 లక్షలకు పైగా ఉన్నాయి. అయితే గ్రేటర్ హైద్రాబాద్ పరిధిలోనే ఈ వాహనాలు ఏరవై లక్షలున్నాయని ప్రభుత్వ గణాంకాలు చెబుతున్నాయి. ఇందులో పదిహేడు లక్షల ద్విచక్రవాహనాలు, 3.5 లక్షల కార్లు, లక్ష గూడ్స్ క్యారేజీలు,ఇరవై వేల ఆటోరిక్షాలున్నాయి. **స్క్రాప్ చేయాల్సిన లిస్ట్ లో 1000 ఆర్టీసీ బస్సులు...** పదిహేను ఏళ్లు దాటిన వాహనాల జాబితాలో వెయ్యి ఆర్టీసీ బస్సులున్నాయి. పలు విద్యా సంస్థల బస్సులు రెండు వేలు పదిహేను ఏళ్లు దాటినట్టుగా అధికారులు గుర్తించారు. పాత వాహనాలను స్క్రాప్ చేసిన యజమానులకు మోటార్ వాహనాల పన్నుపై పది నుంచి పదిహేను శాతం వరకు రాయితీని ఇచ్చే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోంది.కేంద్ర రోడ్డు రవాణ,



రహదారుల మంత్రిత్వ శాఖ నివేదిక మేరకు 15 ఏళ్లు దాటిన వాహనాలతో వెయ్యి రోడ్డు ప్రమాదాలు నమోదయ్యాయి. 2022లో ఈ వాహనాలతో 1,306 ప్రమాదాలు జరిగాయి. ఈ ప్రమాదాల్లో 418 మంది చనిపోయారు. ముఖ్యంగా 15 ఏళ్లు పైబడిన వాహనాలు తరచుగా పాడైపోతున్నాయని రోడ్డు భద్రతా నిపుణులు చెబుతున్నారు.

## ఆర్డీవోకు వినతిపత్రం సమర్పించిన బీసీ నాయకులు



**తెలంగాణ వీణ/సిద్దిపేట:** తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య పిలుపుమేరకు అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ బిసి డిక్లరేషన్ అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ గజ్వేల్ రెవెన్యూ అధికారికి వినతి పత్రం సమర్పించారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం బీసీ కుల గణన చేపట్టి స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్లు 42 శాతం పెంచాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.గత మూడు సంవత్సరాల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు నాలుగు కోట్ల 50 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో కి వచ్చి 9 నెలలు అయినా కావస్తున్న బీసీలకు ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయలేదని ప్రభుత్వంపై వారు మండిపడ్డారు.బీసీ రిజర్వేషన్లు పెంచిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. గజ్వేల్ మండల బీసీ అధ్యక్షులు వల్లపు నర్సింలు, బలమైన శ్రీనివాస్ యాదవ్,జై శెట్టి యాదగిరి, వి. వెంకట చారి, రాజు, పద్మశాలి చారి తదితరులు పాల్గొన్నారు.

## సెమ్స్ ఒలింపియాడ్‌లో రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన కృష్ణవేణి విద్యార్థులు




**తెలంగాణ వీణ/రామగిరి(పెద్దపల్లి ):** సెమ్స్ ఒలింపియాడ్ ఫౌండేషన్ తరపున ప్రతి సంవత్సరం విద్యార్థిని, విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసే ప్రయత్నంలో భాగంగా పిల్లలకి ఒలింపియాడ్ పరీక్షలు ప్రతి సంవత్సరం నిర్వహిస్తుంది. గత సంవత్సరం 2023-24లో జరిగిన సెమ్స్ ఒలింపియాడ్ పరీక్షల ఫలితాలు ఆగష్టు నెల చివరివారంలో విడుదల చేశారు.ఇట్టి ఫలితాలలో కృష్ణవేణి విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయిలో 1,2,3,8 ర్యాంకులు సాధించిన పులి రేవర్షిణి, కొలిపాక కృష్ణ మనోహర్,ఆకుల రితిక,మిట్ట సాయి వర్శిత లు సాధించారు.వీరితో పాటు 12 మంది విద్యార్థులు జోనల్ లెవల్ ర్యాంకులు సాధించారు.ఇట్టి విద్యార్థిని, విద్యార్థులను సెమ్స్ ఒలింపియాడ్ కన్వీనర్ అరకాల రామ చంద్రారెడ్డి,పాఠశాల కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతి రెడ్డి,ప్రధానోపాధ్యాయులు బర్ల శ్రీనివాస్, టిఆర్ఎస్ఎంఎ అధ్యక్షులు సమ్మారావు మరియు డైరెక్టర్స్ శ్రీధర్ బాబు,అనిల్ కుమార్ రెడ్డి,రంజిత్ రెడ్డి లు ఘనంగా సన్మానించారు.ఇట్టి కార్యక్రమము లో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుని కలిసిన ఆర్జి3 కాంట్రాక్టర్స్

**తెలంగాణ వీణ/రామగిరి(పెద్దపల్లి):** శుక్రవారం రామగిరి మండలం ఆర్జి3 కాంట్రాక్టర్స్ రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుని జిఎం సివిల్ సూర్యనారాయణ ని సి అండ్ ఎం.డి బలరాం నాయక్ ని మరియు సంబంధిత అధికారులను కలిసి తాము ఎదుర్కొం టున్న సమస్యల పై వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ప్రధాన సమస్యలైన కాంట్రాక్ట్ కార్మికుడు డ్యూటీకి రాకపోతే ఆ పెనాల్టీ ని కాంట్రాక్టర్ బిల్లు నుండి రికవరీ చేసే విధానం రద్దు చేయాలని మరియు సివిల్ వర్క్స్ సంబంధించిన ఎస్.ఆర్ 2021-22 రిలీజ్ చేసి ఇప్పటికీ మూడు సంవత్సరాలు అయ్యింది అని సంవత్సరానికి ఒక్కసారి చొప్పున ఎస్.ఆర్ రిలీజ్ చేయగలరని తెలియజేయడం జరిగింది.దీనికి అధికారులు సానుకూలంగా స్పందించారు అని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో వనం రామ్ చందర్రావు,ఎరుకల ఓదెలు,డి. తిరుపతి,నాడెం శంకర్,నాడెం సమ్మయ్య,కూడికాల అశోక్, కనుకుల శ్రీనివాస్,కనుకుల సదయ్య,కనుకుంట్ల తిరుపతి, యాసం సతీష్, కిరణ్, కొమ్ము సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# ఓయూ అధికారులు స్పందించి దాడికి పాల్పడిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్..శ్రీకాంత్ యాదవ్..





**తెలంగాణ వీణ/ఓయూ:** గణేష్ నిమజ్జనం రోజు ఉస్మానియా యూనివర్సిటీల ఫ్లెక్సీ విషయం లో విద్యార్థి సంఘాల మధ్య ఘర్షణ వాతావరణం ఏర్పడింది ఈ నేపథ్యంలో ఇద్దరు విద్యార్థి నేతలకు గాయాలు అయ్యాయి. విద్యార్థి నేతలపై దాడిని పలు విద్యార్థి సంఘాలు ఖండిస్తూ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దాడికి గురైన శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి కూడా బహుజన కులాల మీద కొనసాగుతున్న దాడుల గురించి వాటిని ఖండిస్తూ తాను చేస్తున్న పోరాటం తరుణంలో నాపై ఏబీవీపీ విద్యార్థి నేతలు దాడికి పాల్పడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాతో పాటు మరో విద్యార్థి నాయకుడు చందు పై కూడా దాడి చేశారన్నారు. తాను ప్రశ్నిస్తున్నానని ఉద్దేశంతో ఏబీవీపీ నేతలు తనపై దాడి చేశారని అన్నారు. యూనివర్సిటీ అధికారులు స్పందించి దాడికి పాల్పడిన వారి పై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పోలీసులు కూడా వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు..పుట్టా లక్ష్మణ్ (ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి)కోట శ్రీనివాస్ (కాంగ్రెస్ విద్యార్థి నాయకుడు)చటారి దశరథ్ (బి ఆర్ ఎస్ వి సభ్యుడు)రవి నాయక్ (ఎస్ఎఫ్ఐ ఓయూ సెక్రటరీ)ఓయూ కాంగ్రెస్ విద్యార్థి నాయకు లు వలిగొండ నరసింహ, శరత్ నాయక్ (గృజన శక్తి రాష్ట్ర అధ్యక్షుడు)అజాద్ పీ హెచ్ డి రీసెర్చ్ స్కాలర్ )తల్లా అజయ్ స్టూడెంట్ ప్రెసిడెంట్నెల్లి సత్య (ఏఐఎస్ఎఫ్ ఓయూ సెక్రటరీ) సాయిబాగత్ (ఏఐఎస్ఎఫ్ సభ్యుడు)అశోక్ బారి ( టి ఎస్ పి రాష్ట్ర అధ్యక్షుడు) సుమంత్ (పీ డీ ఎస్ యు ఓయూ ప్రసిడెంట్) లింగం (బీసీ సంగం)అల్లూరి విజయ్ ( పీ డీ ఎస్ యు స్టేట్ సెక్రటరీ) పల్లెపు చందు (టి ఎస్ యు ఓయూ ప్రసిడెంట్)ఎన్ ఎం.శ్రీకాంత్ ఉంది యాదవ్ (టిఎస్ ఏ రాష్ట్ర అధ్యక్షుడు పాల్గొన్నారు.

---

# గ్రామీణ ప్రాంతాలకు వ్యాపారాలు విస్తరించాలి విస్తరించాలి: సీతక్క

**- మహిళా పారిశ్రామిక వేత్తలకు ప్రభుత్వ ప్రోత్సాహం - మహిళలు సమాజ సృష్టికర్తలన్న మంత్రి సీతక్క - ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ఆదుకుంటాం - తెలంగాణ పదో వార్షిక లీడర్‌షిప్ సదస్సు ప్రారంభం - మాదాపూర్ టెక్ మహీంద్రా క్యాంపస్‌లో కార్యక్రమం**



**తెలంగాణ వీణ/హైదరాబాద్:** మహిళలు సమాజ సృష్టికర్తలు అని, వారిని చిన్నచూపు చూసే పరిస్థితి ఇంకా ఉండడం వల్లే వెనుకబడి ఉన్నారని మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. మాదాపూర్ లోని టెక్ మహీంద్రా క్యాంపస్ లో సీ2 ఇండియన్ వుమెన్ నెట్‌వర్క్ తెలంగాణ 10వ వార్షిక లీడర్‌షిప్ సదస్సును సీతక్క ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నో రంగాల్లో మహిళలు రాణిస్తున్నా పురుషులే గొప్ప అనే భావన ఉందని, అయితే మహిళలు తక్కువ అనే ఆలోచన నుండి బయటపడాలని చెప్పారు. తాను కష్టాన్ని నమ్ముకుని పనిచేసానని, అందుకే మూడు సార్లు ఎమ్మెల్యేగా, మంత్రి స్థాయి వరకూ వచ్చానని అన్నారు.**ప్రశ్నించడం అలవర్చుకోవాలి...** ఏదైనా సమస్య వచ్చినప్పుడు ప్రశ్నించడం అలవర్చుకోవాలని మంత్రి సీతక్క సూచించారు. పని చేసే చోట మహిళలకు భద్రత లేకపోతే ఇంకెక్కడ భద్రత ఉంటుందని ప్రశ్నించారు. ఏమైనా సమస్యలు ఎదుర్కొంటే వెంటనే ప్రశ్నించడం నేర్చుకోవాలని తెలిపారు. మీకు ఎదురవుతున్న సవాళ్లను తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కారం కోసం చట్టాలు చేస్తామని చెప్పారు. పని ప్రాంతాల్లో మహిళల మీద వేధింపులను సహించేది లేదన్నారు.**గ్రామీణ ప్రాంతాలకు విస్తరించాలి...** వ్యాపారాలు, వ్యాపారవేత్తలు పట్టణాలకే పరిమితం కాకూడదని, గ్రామీణ ప్రాంతాలకు విస్తరించాలని మంత్రి సీతక్క అన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన పారిశ్రామికవేత్తలు ఎదిగినప్పుడే సమాజంలో అంతరాలు తగ్గుతాయని చెప్పారు. అభివృద్ధి వికేంద్రీకరణ జరగాలన్నారు. స్కిల్ డెవలప్మెంట్ కోసం సీఎం రేవంత్ రెడ్డి, ఐటీ మినిస్టర్ శ్రీధర్ బాబు దృష్టి సారిస్తున్నారని చెప్పారు. గ్రామీణ ప్రాంతాలకు ఐటీని విస్తరిస్తున్నారని, సవాళ్లు ఎదురైనప్పుడు పారిపోకోకుండా, చాలెంజ్ గా తీసుకొని మహిళలు నిలదిక్కుకోవాలని సూచించారు.

---

# ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తిపై కేసుల పరంపర సరేగానీ అరెస్ట్ ఎప్పుడు




**తెలంగాణ వీణ/మంథని:**మంథని ప్రెస్ క్లబ్ లో శుక్రవారం రోజున ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బి ఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నాయకులు మాట్లాడుతూ మంథని నియోజకవర్గంలో అనేక అక్రమాలకు పాల్పడిన మంథని మాజీ ఉపసర్పంచ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ఇనుముల సతీష్ ఆగడాలపై పోలీసులు కేసులు నమోదు చేయడం శుభపరిణామం. కానీ ఇప్పటి వరకు మూడు కేసులు నమోదు అయిన ఏ1 ఇనుముల సతీష్‌ను అరెస్ట్ చేయకుండా రెండు కేసుల్లో ఏ2 గా ఉన్న రావికంటి సతీష్‌ను మాత్రమే రిమాండ్ చేయడం పట్ల మంథని ప్రాంత ప్రజల్లో వ్యక్తం అవుతున్న పలు అనుమానాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత పోలీసులపైనా,ప్రభుత్వం పైనా లేదా అని బిఆర్ ఎస్ పార్టీ నాయకులు ఆరోపించారు.గతంలో కూడా అనేక మందిని బ్లాక్‌మెయిల్ చేసి అక్రమ వసూల్లకు పాల్పడటమే కాకుండా పోలీస్‌స్టేషన్లో కేసులు నమోదైన ఇనుముల సతీష్‌ను వెనుకేసుకు వచ్చిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి ఇప్పటికైనా ఆయన అక్రమాలను గుర్తించే విషయంలో కనువిప్పు జరిగిందని ఆశిస్తున్నామని తెలిపారు . కానీ పోలీసులు ఏ1 ను వదిలి ఏ2 ను అరెస్ట్ చేయడం వెనుక ఉన్న మతలబు ఏమిటనేది పెద్ద ప్రశ్నగా మారిందన్నారు . ఇనుముల సతీష్‌తో ఎప్పటికైనా తమ పార్టీకి ఇబ్బందే అని కేసుల పేరుతో బెదిరించి తమ చెప్పు చేతుల్లో పెట్టుకోవడానికి ఏ2 రావికంటి సతీష్‌ను బలిపశువును చేశారా లేక నిజంగానే మంథని ప్రజలకు ఇనుముల సతీష్ పీడను విరగడ చేయడానికి చిత్తశుద్ధితో ఉన్నారా అనేది స్పష్టం చేయాల్సిన బాధ్యత స్థానిక మంత్రిపై ఉన్నదని ఈ పత్రిక సమావేశంలో తెలిపారు. మరోవైపు ఇనుమలు సతీష్ అక్రమాలలో జతకట్టిన వారు ఇప్పుడు తీరు మార్చి దొంగే దొంగా అన్న రీతిలో చేసిన తప్పంతా చేసి తమకు ఏ పాపం తెలియదని ఇదంతా పుట్ట మధు కుట్ర అని మా నాయకుని మీద ఆరోపణలు చేస్తూ కేసుల నుండి బయటపడటానికి ప్రయత్నం చేస్తున్నార అని విమర్శించారు. ఇప్పుడు ఉన్నది ఎవరి ప్రభుత్వం ఎవరు కేసులు పెట్టిస్తున్నారు. అనే విషయం పక్కన పెడితే ఇనుముల సతీష్ వ్యవహారంలో కాంగ్రెస్ పార్టీ వైఖరేంటో ప్రజలకు తెలియజేయాలిసిన అవసరం కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఎంతైనా ఉందని ఈ సందర్భంగా వివరించారు. కాంగ్రెస్ పార్టీలో క్రియాశీల నాయకునిగా కొనసాగిన ఇనుముల సతీష్‌పై మూడు కేసులు నమోదైనా కాంగ్రెస్ పార్టీ ఎందుకు చర్యలు చేపట్టడం లేదో పోలీసులు ఇనుముల సతీష్‌పై కేసులు నమోదు చేయడంలో చూపించిన ఉత్సాహం అరెస్ట్ విషయంలో ఎందుకు చూపడం లేదో ఒకవైపు కేసులు నమోదు చేయించి మరోవైపు మా నాయకునిపై ఆరోపణలు చేయిస్తూ అతన్ని అరెస్ట్ చేయకుండా ఆలస్యం చేయడం వెనుక కాంగ్రెస్ ఆడుతున్న డ్రామా ఏంటో ప్రజలు గమనించాలన్నారు. కాంగ్రెస్ పార్టీకి నిజంగా చిత్తశుద్ధి ఉంటే తక్షణం ఇనుముల సతీష్‌ను అరెస్ట్ చేసి విచారణ చేపట్టడంతో పాటు అతని వెనుక ఉన్న వ్యక్తుల అందరిపై చట్టరీత్య చర్యలు చేపట్టాలన్నారు . ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఏగోలపు శంకర్ గౌడ్, కాయితిసమ్మయ్య, వేల్పుల గట్టయ్య,మంథని లక్ష్మణ్, పెగడ శ్రీనివాస్, వేముల లక్ష్మయ్య, కొండ రవీందర్, మాచిడి రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

---


## కళ్యాణ లక్ష్మి గ్యాస్ సబ్సిడీ పత్రాలను అందజేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య






**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:** యాదగిగుట్టలోని ప్రభుత్వ విప్ కార్యాలయంలో ఆలేరు నియోజకవర్గంలోని తుర్కపల్లి బొమ్మలరామారం యాదగిరిగుట్ట రాజాపేట మండలాలకు సంబంధించిన లబ్ధిదారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కళ్యాణ లక్ష్మి చెక్కులను,మహాలక్ష్మి పథకం కింద మహిళలకు అందించే 500లకే గ్యాస్ సబ్సిడీ పత్రాలను పంపిణీ చేశారు.ఆలేరు నియోజకవర్గంలోని బొమ్మలరామారం మండలంలో 17 చెక్కులను, తుర్కపల్లిలో 28 చెక్కులను,రాజపేట మండలంలో 29 చెక్కులను, యాదగిరిగుట్ట మండలంలో 34 చెక్కులను.అందజేయగా మొత్తం 108 చెక్కులను అందజేశారు.

## యాదాద్రి కొండపై శ్రీ ఆండాళ్ అమ్మవారి ఉంజల్ సేవ





**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:** యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో శుక్రవారం సందర్భంగా శ్రీ ఆండాళ్ అమ్మవారి ఉంజల్ సేవ అర్చకులు నిర్వహించారు.స్వామివారిని మాడ వీధుల్లో ఊరేగించారు. ఈ సేవను తిలకించేందుకు భక్తులు తరలి వచ్చారు.అనంతరం భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

**ఈరోజు సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా శ్రీనిధి కళాక్షేత్రం వరంగల్ వారిచే కూచిపూడి నృత్య ప్రదర్శన నిర్వహింపబడినది** – తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:





# డాక్టర్ ఏఎస్ రావు చేసిన సేవలు చిరస్మరణీయం...

**తెలంగాణవీణ/కాప్రా:** ఈసీఐఎల్ వ్యవస్థాపకుడు డాక్టర్ డా.ఎ.ఎస్ రావు ఎలక్ట్రానిక్స్ పరిశ్రమ అభివృద్ధికి దేశరక్షణ కోసం చేసిన పరిశోధనలు చిరస్మరణీయమని శాస్త్రవేత్తలు రామచంద్రయ్య, లక్ష్మారెడ్డి, నాగేశ్వర్ రావు, ఈసీఐఎల్ రిటైర్డ్ ఉద్యోగి పులుసు భాస్కరరావు కొనియాడారు. శుక్రవారం డా.ఎ.ఎస్.రావు నగర్ కాలనీలోని హెూమ్ జె ఫంక్షన్ హాల్ లో ఏ ఎస్ రావు నగర్ హౌసింగ్ సొసైటీ ఆధ్వర్యంలోడాక్టర్ ఏఎస్ రావు 110వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు వరంగల్ ఎన్ఐటి కెమిస్ట్రీ రిటైర్డ్ ప్రొఫెసర్లు ఎ.రామచంద్రయ్య, ప్రొఫెసర్ కె.లక్ష్మారెడ్డి, ప్రొఫెసర్ నాగేశ్వర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం ఈసీఐఎల్ రిటైర్డ్ ఎంప్లాయ్ పులుసు భాస్కర్ రావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో రిటైర్డ్ ప్రొఫెసర్ ఎ.రామచంద్రయ్య మాట్లాడుతూ.. సైన్స్ తోనే అభివృద్ధి జరుగుతుందని, సైన్స్ వల్ల సమాజం మూడు అడుగులు




ముందుకు వేస్తూ ఉంటే, మూడ విశ్వాసాల వల్ల ఆరు అడుగులు వెనక్కి వెళ్తుండటం ఎదుగు తున్న దేశానికి ఎంతమాత్రం సహేతుకం కాదు. హేతుబద్ధత శాస్త్రీయ దృష్టి లోపించిందనే స్పష్టంగా కనిపిస్తున్నది. సమాజంలో మూడ విశ్వాసాలు పోగొట్టి ప్రజల్లో శాస్త్రీయ దృక్పథం కల్పించడం అనే లక్ష్యంగా డాక్టర్ ఏ.ఎస్. రావు కృషి చేశారన్నారు. ఈసీఐఎల్ అనే సంస్థను 1967 ఏప్రిల్ 11 లో స్థాపించి ఛైర్మన్ గా సారాభాయి, మొదటి బోర్డు డైరక్టర్ అయిన రావు మేనేజింగ్ డైరక్టర్ గా వ్యవహరించారు. మొదటి పది సంవత్సరాలలో రావు ఈసీఐఎల్ కు చుక్కానిగా ఉండి ఉత్పత్తి సామర్థ్యాన్ని, వ్యాపారాన్ని, సహాయాన్ని ఉపాధి సామర్థ్యాన్ని విశేషంగా పెంచారు. భారత ప్రభుత్వం 1971 లో ఎలక్ట్రానిక్స్ కమిషన్ లో ముఖ్య సభ్యునిగా నియమించింది. కార్యక్రమంలో ఈసీఐఎల్ ఎంప్లాయిస్ కోఆపరేటివ్ హౌస్ కన్స్ట్రక్షన్స్ సొసైటీ లిమిటెడ్ అధ్యక్షులు బాలగంగాధర్ తిలక్, ఉపాధ్యక్షులు నాగయ్య, కార్యదర్శి సోమయ్య చారి, సంయుక్త కార్యదర్శి బసవేశ్వర రావు, కోశాధికారి దామోదర్ రెడ్డి, మేనేజింగ్ కమిటీ సభ్యులు రామలక్ష్మి, రంజన మాలత్కర్, సుబ్బారావు, రాజమల్లు, విజయ్ కుమార్, రామ్మూర్తి, టి. శ్రీనివాస్, డాక్టర్ ఏఎస్ రావు నగర్ కాలనీవాసులు పాల్గొన్నారు.

# దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలో
# అక్రమ నిర్మాణాల జోరు....

**- పద్మశాలి టౌన్ షిప్‌లో యథేచ్ఛగా అదనపు అంతస్తుల నిర్మాణాలు...**
**- పట్టించుకొని అధికారులు ...**









**తెలంగాణవీణ/కీసర:** దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని పలు కాలనీల్లో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవటం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. అక్రమనిర్మాణాలను మున్సిపల్ అధికారులే ప్రోత్సహించడంతో మున్సిపల్ ఆదాయానికి గండిపడుతుంది, పూర్తి స్థాయి టౌన్ ప్లానింగ్ అధికారిలేకపోవడం, ఉన్న టౌన్ ప్లానింగ్ సిబ్బంది ప్రజా ప్రతినిధుల కనుసన్నల్లో పనిచేస్తుండడంతో అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్టపడడంలేదు. రెసిడెన్షియల్ అనుమతులు పొందిన కొందరు నిర్మాణదారులు మున్సిపల్ చట్టాన్ని ఉల్లంగిస్తూ కమర్షియల్ నిర్మాణాలు కొనసాగిస్తున్న టౌన్ ప్లానింగ్ సిబ్బంది కన్నెత్తి చూడడంలేదు. కాగా దమ్మాయిగూడ మున్సిపాలిటీకి పూర్తి స్థాయిలో టౌన్ ప్లానింగ్ అధికారి లేకపోవటంతో అక్రమ నిర్మాణాలకు మరింత అనుకూలంగా మారుతోంది. ఇంచార్జీ టౌన్ ప్లానింగ్ అధికారి ఉన్నా వారానికి ఒక్కసారి చుట్టపు చూపుగా వస్తూ కార్యాలయానికే పరిమితం కావటంతో కాలనీలో కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలపై క్షేత్ర స్థాయిలో పరిశీలించకపోవటంతో ఇక్కడ అక్రమ నిర్మాణాలు విచ్చల విడిగా కొనసాగుతున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దమ్మాయిగూడ పద్మశాలి టౌన్ షిప్ ,తో పాటు పలు కాలనీల్లో నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు వెలుస్తున్నా అధికారులు పట్టించుకోవటం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి ఇక్కడి అక్రమనిర్మాణాలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# నాగారం మున్సిపాలిటీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా: ఎమ్మెల్యే సీహెచ్ మల్లారెడ్డి

**- రూ. 39 లక్షలతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం...**

**తెలంగాణవీణ/కీసర :** నాగారం మున్సిపాలిటిని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని మేడ్చల్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నాగారం మున్సిపల్ పరిధిలోని 7వ వార్డులో రూ.39.10 లక్షలతో చేపట్టనున్న భూగర్భ డ్రైనేజీ, సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి తగిన నిధులు వెచ్చించి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు మౌళిక వసతులను మెరుగు పర్చేందుకు తగిన చర్యలు



చేపడుతున్నామని తెలిపారు. కార్యక్రమంలోమున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి, వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్, కమిషనర్ జి. రాజేంద్ర కుమార్, స్థానిక కౌన్సిలర్ గూడూరు సబిత ఆంజనేయులు గౌడ్ తో పాటు పార్టీ నాయకులు, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు పాల్గోన్నారు.




## 22న విరాట్ విశ్వకర్మ 18వ యజ్ఞమహోత్సవం....



**తెలంగాణవీణ/కాప్రా:** శ్రీ విశ్వబ్రాహ్మణ సంఘం కాప్రా సర్కిల్ ఆధ్వర్యంలో 22 ఆదివారం మీర్పేట్ హెచ్బీకాలనీలో పస్టు ఫేస్ ప్లే గ్రౌండ్‌లో ఉదయం 8 గంటలకు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి విగ్రహానికి ప్రత్యేక పూజ పూలం కరణ , విశ్వకర్మ జెండా ఆవిష్కరణ.9 గంటలకు యజ్ఞ మ హెూత్సవం, సాంస్కృతిక కార్యక్రమాలు, అన్నప్రసాద వితరణ , సాయంత్రం స్వామివారి ఊరేగింపు కార్యక్రమాలను నిర్వ హించనున్నారు. కాలనీవాసులు, భక్తులు, బంధుమిత్ర సపరివార సమేతంగా పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావలాని కోరారు.

## డాక్టర్ ఏఎస్ రావు 110 జయంతి వేడుకలు...



**తెలంగాణవీణ/కాప్రా:** పద్మ విభూషణ్,అవార్డు,గ్రహీత, ఎలక్ట్రానిక్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ప్రారంభ, మేనేజింగ్, డైరెక్టర్, డాక్టర్,ఏఎస్ రావు110 వ, జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఏఎస్ రావునగర్ లోని ఆయన విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళ్ళర్పించారు.ఏ ఎస్ రావు నగర్, డివిజన్ అధ్యక్షులు కేశెట్టి ప్రసాద్ , సీనియర్, కాంగ్రెస్, నాయకులు, బొజ్జ రాఘవరెడ్డి , మేఘ రాజుగారు, లింగం గారు, డివిజన్ నాయకులు విట్టల్ నాయక్ గా , భద్రగామ నరసింహలు పాల్గొన్నారు.

## దమ్మాయిగూడలో రేబిస్ టీకా డ్రైవ్...




**తెలంగాణవీణ/కీసర:** ప్రపంచ రేబీస్ డే సందర్భంగా దమ్మాయిగూడ మున్సిపల్ కార్యాలయం ఆవరణలో చైర్ పర్సన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రజలు కుక్కకాటుకు గురి కాకుండా సిఎఫ్ఓ సెల్ఫ్ డైరెక్టర్ - బ్లూ క్రాస్ ఆఫ్ హైదరాబాద్, వరల్డ్ వెటర్నరీ సర్వీసెస్ సహకారంతో సెప్టెంబర్ 15 నుంచి 29 వరకు సామూహిక రేబిస్ టీకా డ్రైవ్‌ను నిర్వహిస్తోంది. వీధి కుక్కల పెంపుడు కుక్కలు కరిచిన రెబెల్ సోకకుండా ఉండేందుకు వ్యాక్సినేషన్ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించి రేబిస్ రహిత జోన్‌గా మార్చడానికి, రేబిస్ కారణంగా ఎటువంటి మానవ మరణాలు సంభవించకుండా పెంపుడు కుక్కలకు, వీధి కుక్కలకు ఈ వ్యాక్సినేషన్ డ్రైవ్‌ను అనుభవజ్ఞులైన పశువైద్యులు, జంతు సంక్షేమ నిపుణుల బృందం నిర్వహిస్తుంది.409 కుక్కలకు టీకాలు వేశారు.వైస్ చైర్మన్ మాదిరెడ్డి నరేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఎ.నాగ మణి, కౌన్సిలర్లు వసుపతి రమేష్ గౌడ్, రామారం శ్రీహరి గౌడ్, ఆర్ఎస్కే కుమారి వైద్య బృందం, సానిటరి ఇన్స్పెక్టర్ ప్రభు, కాలనీ వాసులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.ద

## పోల్స్ ట్రాన్స్ఫార్మర్ షిఫ్టింగ్ పనులు పరిశీలన: కార్పొరేటర్ ప్రేమ్ కుమార్


**తెలంగాణ వీణ/మల్కాజ్గిరి:** ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని బి జె ఆర్ నగర్ లో రిటైనింగ్ వాల్ , మెట్ల నిర్మాణ పనులను పోల్స్ షిఫ్టింగ్ ట్రాన్స్ఫార్మర్ షిఫ్టింగ్ పనులను కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు .ఈ కార్యక్రమంలో ఏఈ శ్రీకాంత్ ఎలక్ట్రికల్ ఏఈ గోపాల్ నాయకులు బాబు సత్యనారాయణ సంపత్ రావు కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



## హత్య కేసులో ఇద్దరికి జీవిత ఖైదు


**తెలంగాణ వీణ/హైదారాబాద్:** ఒక వ్యక్తిని హత్య చేసిన కేసులో ఇద్దరికి జీవిత కారాగార శిక్ష విధిస్తూ నిజామాబాద్ శేషన్స్ జడ్జి సునిత కుంచాల శుక్రవారం సంచలన తీర్పు వెలువరించారు.నగరంలోని నాగరం బ్రాహ్మణ కాలని కి చెందిన షేక్ మజీద్ ను హత్య చేసిన షేక్ జుబీర్ కు హత్యకు సహకరించిన షేక్ అతిథి లకు జీవిత కారాగార శిక్ష విధించారు.ఎల్లమ్మ గుట్టకు చెందిన షేక్ జూబీర్ భార్యను ఒంటి గంటకు పంపిస్తే నీకు రెండు వేలు ఇస్తానని మజీద్ ఒక సమయంలో అన్నాడు.చీటికి మాటికి ఫోన్ చేస్తూ వేధించే వాడు.ఇతని వేధింపులు భరించ లేక తన చిన్న నాన్న అయిన షేక్ అతీక్ ను ఆటో లో వెంట బెట్టుకొని29డిసెంబర్ న నా గారం లోని బ్రాహ్మణ కాలనికి వెళ్లి మజిత్ ను ఆటోలో తీసుకొని డిచ్ పల్లి మండలం బర్ది పూర్ లో కల్లు త్రాగించి,త్రాగిన మత్తులో ముగ్గురు ఆటోలో తిరుగు ప్రయాణ మయ్యారు.తన భార్య పట్ల  అవమాన కరంగా మాట్లాడడం,తో భరించలేని భరించ లేని షేక్ జుబిర్ ఆటోలో తనతో పాటు కూర్చున్న మజీద్ ను వెంట తెచ్చుకున్న చాకు తో కడుపులో పొడిచడని, బర్దిపూర్ శివారు లోని కాలువలో పడే శారని, నేర అభియోగాలు కోర్టు న్యాయ విచారణలో రుజువు కావడంతో ముద్దాయిలు ఇద్దరికి హత్య కేసులో జీవిత ఖైదు,రెండు వేల రూపాయల జరమానా,సాక్ష్యాలు లేకుండా చేయడం.అనే నేరం ప్రకారం ఏడేళ్ళ కఠిన జైలు శిక్ష విధిస్తూ సే షాన్స్ జడ్జి సునిత తీర్పు చెప్పారు.

## తిరుమల తిరుపతి వెంకన్న దర్శనం..: కాంగ్రెస్ సీనియర్ నాయకులు  చెన్నారెడ్డి



**తెలంగాణ వీణ/మల్కాజ్గిరి:** రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం లో సిఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలన లో నిరుపేదలకు సంక్షేమ పథకాలు ప్రతి నిరుపేద కుటుంభాలకు అందాలని, రాష్ట్ర క్యాబినెట్ లో మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ బాబు కు మంత్రి పదవి రావాలని, కోరుతూ శుక్రవారం తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి దర్శించుకుని ప్రార్ధించినట్లు నేరేడ్మెట్ కాంగ్రెస్ నాయకులు చెన్నారెడ్డి తెలిపారు. చెన్నారెడ్డి మాట్లాడుతూ  మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సమక్షంలో మల్కాజిగిరి నియోజకవర్గం అభివృద్ధికి, నిరుపేదలకు సంక్షేమ పథకాలు అదేవిధంగా కృషి చేయాలని కోరుకుంటూ , తిరుమల తిరుపతి వెంకన్నను దర్శించుకున్నానని తెలిపారు. మైనంపల్లి హనుమంతరావు ఆయురారోగ్యాలతో ఉండేలా,  నిరుపేదలకు అండగా ఉంటూ, సంక్షేమ పథకాలను వారికి అందే విధంగా కృషి చేయాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

## గుండాలలో తాగునీటి సమస్యను పరిష్కరించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**తెలంగాణ వీణ/యాదగిరి గుట్ట:** గుండాల మండలంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య  సహకారంతో రెండు బోర్లకు మరమ్మతులు చేయించారు.మరో నూతన బోరు వేయగా నీళ్లు ఎక్కువగా రావటం తో అక్కడి నాయకులు,ప్రజలు సంతోషం వ్యక్తం చేసి ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ  సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కొబ్బరికాయ కొట్టి నీటిని విడుదల చేశారు.



# సహజ వనరుల పునరుద్ధరణతో తెలంగాణకు పూర్వ వైభవం

**తెలంగాణవీణ/హైదరాబాద్ :** పర్యావరణమే జీవనాధారం, మానవ మనుగడకు జలమే జీవనాధారం. జలంలేకుండా జీవం లేదన్నది జగమెరిగిన సత్యం. జీవి బతకడానికి గాలి, నీరు, ఆహారం అత్యావశ్యకం. ఈ మూడు ప్రకృతి ఇచ్చిన వరం. అందుకే పర్యవరణ పరిరక్షణ అందరి బాధ్యతగా భావించాం. అడవులు పెంచాం. జల వనరులను ఏర్పాటు చేసుకున్నాం. ఫలితంగా గాలి, నీరు, ఆహారం పొందుతున్నాం.కాని,  పెరుగుతున్న అవసరాలు, స్వార్ధంతో కూడిన చర్యలు, మానవ తప్పిదం కారణంగా పర్యావరణం నానాటికి కుదించుకు పోతుంది. పట్టణీకరణ, ఆధునిక పోకడల కారణంగా ప్రకృతి ప్రసాదించిన గాలి, నీరు కలుషితం అవుతున్నాయి. ఆహారంలో కల్తీ పెరిగి అనారోగ్యం పాలవుతున్న వారి సంఖ్య రోజు రోజుకు పెరుగుతుంది. **హైడ్రాతో హడల్...** ఈ పరిస్థితిని నివారించడం కోసం తెలంగాణ ప్రభుత్వం నడుం బిగించింది.పర్యావరణ పరిరక్షణకు వేగవంతమైన చర్యలు చేపట్టింది. జల వనరుల పరిరక్షణకు ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేసింది. చెరువులు, కుంటలను పరిరక్షించడంతో నగరంలో ముంపు సమస్యను అధిగమించడానికి కఠిన చర్యలకు ఉపక్రమించింది. స్వార్ధపరుల అక్రమాలకు అడ్డుకట్టవేస్తుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాహసోపేతంగా తీసుకున్న నిర్ణయంతో హైడ్రా అనే సంస్థ ఏర్పాటయింది.  నగరాలు మహానగరాలుగా, పట్టణాలు నగరాలుగా, గ్రామాలు పట్టణాలుగా విస్తరించడంతో పాటు కాలుష్యంతో కూడిన పారిశ్రామి వాడలు పెరగడంతో జలాశయాలు కనుమరుగవుతున్నాయి. పర్యావరణం హరించి కాలుష్యం పెరుగుతోంది. పూర్వకాలంలో ఏర్పాటు చేసుకున్న చెరువులు, కుంటల్లో విలాసవంతమైన భవనాలు వెలుస్తున్నాయి. ఫలితంగా వరద ప్రవాహాలకు అడ్డుకట్ట పడుతోంది. దీంతో చెరువులు, కుంటలు మటుమాయం అవుతున్నయి. అకాల వర్షాలతో వచ్చిన వరద ప్రవాహాలు నగరాన్ని ముంచెత్తుతున్నాయి. ప్రకృతిని కాపాడుకునే యజ్ఞం అందుకే తెలంగాణ ప్రభుత్వం ప్రకృతిని కాపాడుకునే యజ్ఞం ప్రారంభించింది. ఆ కార్యక్రమం పేరే హైడ్రా. ఇప్పుడు హైడ్రా అంటే  భూ మాఫీయాగాళ్లు హడలెత్తిపోతున్నారు. ప్రకృతికి ఆటంకం కలిగించిన శక్తులతో హైడ్రా పోరాటం కొనసాగడంతో ప్రకృతి ప్రేమికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. హైదరాబాద్‌లో కబ్జాలకు తావు లేదంటూ, ఆక్రమణల అడ్డు తొలగిస్తామంటూ అధికార యంత్రాంగం ముందుకు సాగడంతో ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్లలో అక్రమంగా వెలసిన కట్టడాలు పేక మేడలుగా కుప్పకూలిపోతున్నాయి. వరద ప్రవాహాలకు అడ్డు తొలగడంతో తటాకాలలో జళ కల నెలకొంటుంది.లేక్ సిటీగా నగరానికి పూర్వ వైభవం రాష్ట్రానికి ఆర్థిక పరిపుష్టి కల్పించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం  పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆకట్టుకుంటుంది. సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించి భవిష్యత్ తరాలకు అందించడానికి చర్యలను వేగవంతం చేసింది. ఒకప్పటి లేక్ సిటీ కాలక్రమేనా ఫ్లడ్ సిటీ గా మారడంతో వరద ముంపు నుండి నగరాన్ని కాపాడటంతో పాటుగా పర్యావరణాన్ని పరిరక్షించానికి కంకణబద్దమై వేగవంతమైన చర్యలకు శ్రీకారం చుట్టింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దూరదృష్టతో తీసుకున్న  ఈ మూడు నిర్ణయాలను అమలు పర్చడంలో అధికార యంత్రాంగం ఎంతో పట్టుదలతో వ్యవహరిస్తున్నారు. కాలక్రమేనా సానుకుల ఫలితాలను రాబడుతోంది. గ్రేటర్ హైదరాబాద్ కు లేక్ సిటీగా పూర్వ వైభవం తీసుకురావడానికి చర్యలు చేపట్టింది. జలాశయాలను కాపాడి, ప్రకృతిని పరిరక్షించడం ద్వారా ముంపు సమస్యలను అధిగమించడానికి  ప్రయత్నాలు  ప్రారంభించింది.కనుమరుగైన చెరువులు ప్రభుత్వ లెక్కల ప్రకారం హైదరాబాద్ పరిధిలో 185 చెరువులు,  హెచ్ ఎం డీ ఏ పరిధిలో మరో 3500 తటాకాలు ఉన్నాయి. అయితే గత 40 సంవత్సరాల కాలంలో 56 చెరువులు మాయమయ్యాయి.  మాయమైన కుంటల సంఖ్య తేలాల్సి ఉంది. అత్యధిక నీటి కుంటల్లో నివాసాలు ఏర్పడ్డాయని ప్రభుత్వం గుర్తించింది. ఎఫ్ టి ఎల్ , బఫర్ జోన్లలో భారీ భవంతులు వెలిశాయి. మొత్తంగా 60 శాతానికి పైగా చెరువులు, తటాకాల భూముల్లో ఆక్రమణలు జరిగాయి. నగరంలో లక్షల్లో ఉన్న జనాభా కోట్లల్లో పెరగడం, పెరిగిన జనాభాకు అనుగుణంగా నివాసాలు ఏర్పాటు చేసుకొనేంత స్థలాల లభ్యత లేక పోవడంతో చెరువులు, కుంటలను మాయం చేసి నివాసాలు ఏర్పాటు చేసుకుంటున్నారు. ఈ అక్రమాలకు భూ కబ్జాదారులు, రియాల్టర్లు ప్రధాన కారణం అని ప్రభుత్వం పేర్కొంది.వెయ్యి కోట్ల విలువైన భూముల స్వాధీనంఆక్రమణలు తొలగించి, జలవనరులను పరిరక్షించడానికి ప్రభుత్వం విపత్తుల నిర్వహణ, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ కోసం హైదరాబాద్  డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ ప్రొటెక్షన్  ఏజెన్సీ ని ఏర్పాటు చేసింది. అక్రమ నిర్మాణాలను అరికట్టడం, ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించడం, చెరువులు, కుంటలను కాపాడటం సంస్థ లక్ష్యాలుగా ప్రకటించింది. గత రెండు మాసాలుగా ఈ సంస్థ



కొలను వెంకటేశ్వర రెడ్డి, ఎస్ పి, జైల్స్ ( రిటైర్డు)
కన్వీనర్, తెలంగాణ యూనిఫార్ముడు సర్వీసెస్ జేఏ

హైదరాబాద్ పరిధిలోని చెరువులు, కుంటలు, జలాశయాలను అధ్యయనం చేసి అక్రమాలను తొలగించడం జరుగుతుంది. ఇప్పటి వరకు కబ్జాలకు గురైన 23 ప్రాంతాల్లోని 111.72 ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుంది. ఈ భూముల విలువ రూ.1000 కోట్ల వరకు ఉంటుందని ప్రభుత్వం అంచనా వేసింది. ఈ భూముల్లో వెలిసిన 262 అక్రమ కట్టడాలను కూల్చి వేసింది.హైడ్రా చర్యలు హర్షనీయంగా ఉన్నాయి. ఇటాంటి కార్యక్రమాలు రాష్ట్రమంతటా అమలు కావాలని ప్రకృతి ప్రకృతి ప్రేమికులు కోరుతున్నారు. పురపాలక సంఘాల పరిధిలో కూడా చెరువులు, కుంటలు, ఇతర జలాశయాలు మాయమవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రియాల్టర్లు, భవన నిర్మాణాలకు అనుమతులిచ్చే అధికారులు కుమ్మక్క కావడంతో ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్లలో కూడా వెంచర్లు వెలుస్తున్నాయని ప్రభుత్వం దృష్టికి తెస్తున్నారు.ఆక్రమనలకు అడ్డుకట్ట వేయడం ద్వారా చెరువులు, కుంటల ప్రభుత్వ భూములను పరిరక్షించడంతో పాటు జలవనరులను పెంచుకొని, పర్యావరణాన్ని పరిరక్షించవలసి ఉందని అంటున్నారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకుంటున్న కఠిన చర్యలకు సర్వత్రా మద్దతు పలుకుతున్నారు.తెలంగాణ జల వనరులకు పూర్వ వైభవం తీసుకురావాలని కోరుకుంటున్నారు.

---

## బీసీ కులాల ఐక్య వేదిక రాష్ట్ర కార్యదర్శి చేగూరి రామ్మోహన్ కురుమ పుట్టినరోజు వేడుకలు

### - శుభాకాంక్షలు తెలిపిన బీసీ కులాల నాయకులు



**తెలంగాణ వీణ/మల్కాజిగిరి:** బీసీ కులాల ఐక్యవేదిక తెలంగాణ,రాష్ట్ర కార్యదర్శి చేగూరి రామ్ మోహన్ కురుమ  పుట్టిన రోజు వేడుకలను రాష్ట్ర అధ్యక్షులు కామల్ల ఐలన్న కమిటీ ఆధ్వర్యంలో బీసీ భవన్ లో బిసి కులాల ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఓల్డ్ సఫీల్ గూడ, భరత్ నగర్ పెద్దమ్మ గుడి చౌరస్తాలో బీసీ నాయకులు, శ్రేయోభిలాషులు, స్నేహితులు, అభిమానుల మధ్య చేగూరి రామ్ మోహన్ కురుమ  పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. బీసీ నాయకులు కలిసి శాలువాలతో ఘనంగా సత్కరించి , కేక్ కట్ చేయించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్బంగా రాష్ట్ర అధ్యక్షులు కామల్ల ఐలన్న , చేగూరి రామ్ మోహన్ కురుమ ని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈసందర్బంగా ఐలన్న మాట్లాడుతు చేగూరి రామ్ మోహన్ కురుమ  భవిషత్ ఉన్న గొప్ప నాయకుడని, ప్రజల మధ్య ఉంటు ప్రజా సమస్యల పరిస్కారంలో నిస్వార్ధంగా సేవలందించే గొప్ప వ్యక్తని ఆయన కొనియాడారు, ఆనంద్ బాగ్ డివిజన్, ఎన్.ఎం.డి.సి కాలనికి గతంలో కాలనీ అధ్యక్షులుగా ఉండి ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించారని పేర్కొన్నారు, కురుమ సంఘం జంట నగరాలకు ఉపాధ్యక్షులుగా సేవలు అంది స్తున్నారని అన్నారు,బీసీ కులాల ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైనప్పటి నుంచి చేగూరి రామ్ మోహన్ కురుమ బాధ్యతాయుతంగా బీసీ కులాల ఐక్యవేదిక అభివృద్ధికి, సంక్షేమానికి, బీసీ కులస్తుల అభ్యున్నతికి కోసం నిరంతరం కృషి చేస్తున్న నాయకుడని ఐలన్న అన్నారు, ఈ నెల 12 న జరిగిన బీసీ కులాల ఐక్యవేదిక తెలంగాణ వార్షికోత్సవ సభ విజయ వంతములో ముఖ్యమైన పాత్ర పోషించారని అన్నారు,ప్రతి ఒక్కరిని ప్రేమతో ఆప్యాయతగ కలుపు పోయే గొప్ప గుణ స్వభావం కలిగిన ఉన్న నాయకుడని గుర్తు చేశారు, ఇలాగె ప్రతి సంవత్సరం పుట్టిన రోజు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి పేదల సంక్షేమం, అభివృద్ధి కోసం, కృషి చేయని ఐలన్న పిలుపు నిచ్చారు,ఈ కార్యక్రమములో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రొయ్యల కృష్ణమూర్తి, రాష్ట్ర కోశాధికారి బత్తిని నర్సింహా గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు జినుకుంట రమేష్ గౌడ్, సహాయ కార్యదర్సులు కాసర్ల నాగరాజు, రజక, పిట్టల భాస్కర్ నేత, జోగు శ్రీనివాస్ కురుమ, పేపర్ శ్రీనివాస్ నేత, బండ లక్ష్మి నారాయణ కురుమ, చెరుకు సాంబరాజు ముదిరాజ్, చుక్క సుధాకర్ పటేల్, తోట నాగేష్ పటేల్, కత్తెరపల్లి సంపత్, సిలుముల కృష్ణ, జోగు కుమారస్వామి కురుమ, జే.రాములు పటేల్, గోపాల్ గౌడ్, అజీజ్, వెంకటయ్య, కటికల భిక్షపతి ముదిరాజ్, బి.స్వామి, ఎం.బాల్ రెడ్డి, సి. శ్రీనివాస్ రెడ్డి, రవీందర్, సూర వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు



## ధరణి పెండింగ్ దరఖాస్తులకు సత్వర పరిష్కారం: మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**తెలంగాణవీణ/మెదక్ జిల్లా ప్రతినిధి:** పెండింగ్ ధరణి అర్జీలను స్పెషల్ డ్రైవ్ పద్ధతిలో పరిష్కరించడానికి జిల్లా రెవెన్యూ యంత్రాంగం నిమగ్నమైందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. జూలై 1వ తేది నాటికి జిల్లాలో సుమారుగా 10,400 దరాఖాస్తులు పెండింగ్ లో ఉంటే జులై, ఆగస్టు , సెప్టెంబర్ లో వచ్చిన దరఖాస్తులు మొత్తంగా సుమారుగా 14,000 దరఖాస్తులు వచ్చాయన్నారు.గడిచిన రెండున్నర నెలల్లో జులై, ఆగస్టు,సెప్టెంబర్ 20వ తేదీ వరకు సుమారుగా 10,000 దరఖాస్తులు పరిష్కరించామనీ,  ఇంకా మిగిలిన దరఖాస్తులను కూడా అతి త్వరలో పరిష్కరించడానికి జిల్లా రెవెన్యూ యంత్రాంగం కృషి చేస్తున్నదన్నారు. వచ్చే వారం నుండి ప్రతి సోమవారం అన్ని తహశీల్దారు కార్యాలయాలలో , రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయాలలో కూడా ప్రజావాణి నిర్వహిస్తున్నామనీ, ప్రజలందరూ భూమి, ధరణి సమస్యలు ఉంటె సంబందిత తహశీల్దారు, రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయాలలో ఏర్పాటు సోమవారం ఏర్పాటు చేసే ప్రజావాణిలో సంప్రదించాలన్నారు. దరఖాస్తుపై (7) పని దినములలో వ్రాత పూర్వకముగా సమాధానం ఇవ్వబడుతుందనీ ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

6 9 TV తెలుగు
తెలంగాణ వీణ
తెలుగు దినపత్రిక
For Advertisements
8328209811
Flat No 204,
Mythri Appartments,
Opp BSNL Office, ECIL

# బంగ్లాదేశ్‌ను వణికిస్తున్న ఆకాశ్ దీప్




టీమిండియా వ్యూహం పనిచేసింది. స్పిన్ పిచ్?ను పేస్ వికెట్?గా మార్చి బంగ్లాదేశ్?కు షాక్ ఇవ్వాలనుకున్న కెప్టెన్ రోహిత్ శర్మ, కోచ్ గౌతం గంభీర్ స్ట్రాటజీ వర్కౌట్ అయింది. పేస్, స్వింగ్?కు అనుకూలిస్తున్న చెన్నై వికెట్?పై బంగ్లా బ్యాటర్లకు పట్టపగలే చుక్కలు చూపిస్తున్నారు భారత బౌలర్లు. ఒక్కో పరుగు చేయడానికి చెమటోడ్చేలా చేస్తున్నారు. ఒక బౌలర్ అయితే ఆ టీమ్ బ్యాటర్ల వెన్నులో వణుకు పుట్టిస్తున్నాడు. క్రీజులో నిలదొక్కుకోవాలంటేనే భయపడేలా చేస్తున్నాడు. అతడే ఆకాశ్?దీప్. అతడి దెబ్బకు బంగ్లా బ్యాటర్లు భయపడుతున్నారు. అద్భుతమైన పేస్, అనూహ్యమైన బౌన్స్, స్వింగ్?తో అతడు వేస్తున్న డెలివరీస్? ఎదుర్కొనేందుకు ప్రత్యర్థి ఆటగాళ్లు వణికిపోతున్నారు. ఇన్నింగ్స్ ఆరంభంలోనే బంగ్లాకు షాక్ ఇచ్చాడు ఆకాశ్?దీప్. బంగ్లాదేశ్బ్యాటర్లు జస్?ప్రీత్ బుమ్రా కోసం ప్రిపేర్ అయి వచ్చారు. అతడి స్పెల్?ను దాటితే మిగతా వాళ్లను అలవోకగా ఎదుర్కొవచ్చని.. పరుగుల వరద పారించొచ్చని అనుకున్నారు. కానీ ఇంకో ఎండ్? నుంచి బౌలింగ్ స్టార్ట్ చేసిన ఆకాశ్?దీప్ వాళ్లకు ఆ ఛాన్స్ ఇవ్వలేదు. నిప్పులు చెరిగే బంతులతో ప్రత్యర్థి బ్యాటర్లకు వణుకు పుట్టించాడు. ఆరంభంలోనే జాకీర్ ఖాన్ (3)ను క్లీన్?బౌల్డ్ చేశాడు. ఫుల్ లెంగ్త్ డెలివరీతో అతడ్ని బీట్ చేసి బౌల్డ్ చేశాడు. ఆ తర్వాతి బంతికే మోమినుల్ హక్ (0)ను క్లీన్?బౌల్డ్ చేశాడు. ఫుల్ లెంగ్త్?లో పడి లోపలకు దూసుకొచ్చిన బంతిని ఆడలేకపోయాడు మోమినుల్. తొలి బంతికే ఔట్ అయి నిరాశతో క్రీజును వీడాడు. గంటకు 140 కిలోమీటర్లకు తగ్గని వేగం, స్వింగ్, బౌన్స్?తో బంతులు సంధిస్తూ బ్యాటర్లను ముప్పుతిప్పలు పెట్టాడు ఆకాశ్?దీప్. దిగ్గజ పేసర్ మహ్మద్ షమి లేని లోటు కనపడకుండా చేశాడు ఆకాశ్?దీప్. అతడిలాగే మెరుపు వేగంతో బంతులు విసిరాడు. బ్యాటర్లను ఊరిస్తూ ఫుల్ లెంగ్త్ డెలివరీస్ వేశాడు. వికెట్లు తీయాలనే కసితో బౌలింగ్ చేశాడు. ఫస్ట్ స్పెల్?లో 5 ఓవర్లలో 19 పరుగులు ఇచ్చి 2 కీలక వికెట్లు తీశాడు ఆకాశ్?దీప్. ఆ తర్వాత బంగ్లా బ్యాటర్లు పెవిలియన్?కు క్యూ కట్టసాగారు. పేసుగుర్రం జస్?ప్రీత్ బుమ్రా (3 వికెట్లు), స్పిన్నర్ రవీంద్ర జడేజా (2 వికెట్లు) ఆ టీమ్ పనిపట్టారు. దీంతో ఆకాశ్ దీప్ మళ్లీ బౌలింగ్? చేయాల్సిన అవసరం రాలేదు. ప్రస్తుతం బంగ్లాదేశ్ 8 వికెట్లకు 112 పరుగులతో ఉంది. ఆ టీమ్ స్కోరు 150 దాటడం కష్టంగానే ఉంది. ఈ ఇన్నింగ్స్?లో హైలైట్?గా నిలిచిన ఆకాశ్?దీప్ బౌలింగ్ చూసిన అభిమానులు.. షమి వారసుడు దొరికేశాడని అంటున్నారు. అచ్చం అతడిలాగే బౌలింగ్ చేస్తున్నాడని, రివర్స్ స్వింగ్, యార్కర్స్, స్లో బౌన్సర్స్ లాంటివి నేర్చుకుంటే మరింత డేంజరస్ బౌలర్?గా మారే అవకాశం ఉందని చెబుతున్నారు. ఇలాంటి బౌలర్లే మనకు కావాలని.. ఇన్నాళ్లూ ఎక్కడ ఉన్నావ్ బాస్ అని అడుగుతున్నారు. ఆకాశ్?దీప్ ఇలాగే బౌలింగ్ చేస్తూ పోతే సిరాజ్ ప్లేస్?కు ప్రమాదం పొంచి ఉందంటున్నారు.

# బుమ్రా బౌలింగ్‌లోనే అత్యుత్తమ బంతి..!




జస్ప్రీత్ బుమ్రా బంగ్లాదేశ్ జట్టును గడగడలాడించాడు. తన డేంజరస్ స్పెల్‌తో బంగ్లా బ్యాటర్లను భయపెట్టాడు. దీంతో చెన్నైలో తన పేరుతో ఎన్నో రికార్డులను లిఖించున్నాడు. చెన్నై టెస్టు రెండో రోజు భారత ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా బంగ్లా బ్యాటర్ల పాలిట కిల్లర్ బౌలింగ్‌తో ఇచ్చి పడేశాడు. బంగ్లాదేశ్ ఓపెనర్ షాద్‌మన్ ఇస్లామ్‌ను తన 'మ్యాజికల్ బాల్'తో క్లీన్ బౌల్డ్ చేసి టీమిండియా ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా సంచలనం సృష్టించాడు. జస్ప్రీత్ బుమ్రా వేసిన ఈ మ్యాజికల్ బాల్ సోషల్ మీడియాలో చర్చనీయాంశమైంది. 2 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద జస్ప్రీత్ బుమ్రా బౌలింగ్‌లో షాద్‌మన్ ఇస్లామ్ పెవిలియన్ దారి చూపించాడు. జస్ప్రీత్ బుమ్రా వేసిన ఈ బంతికి షద్మాన్ ఇస్లాం వద్ద సమాధానం లేదు. జస్ప్రీత్ బుమ్రా ఈ బంతి ఆఫ్ స్టంప్‌ను పడేసింది. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. జస్‌ప్రీత్ బుమ్రా వేసిన ఈ బాల్‌ను చూస్తే, ఇది శతాబ్దపు అత్యుత్తమ బంతి అంటూ నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. వాస్తవానికి, బంగ్లాదేశ్ మొదటి ఇన్నింగ్స్‌లో జస్ప్రీత్ బుమ్రా మొదటి ఓవర్‌లోనే బౌలింగ్ చేయడానికి వచ్చాడు. ఆపై షాద్‌మన్ ఇస్లాం స్ట్రైక్‌లో ఉన్నాడు. తొలి ఓవర్‌లో జస్ప్రీత్ బుమ్రా వేసిన తొలి 5 బంతుల్లో షాద్‌మన్ ఇస్లాం 2 పరుగులు మాత్రమే చేశాడు. ఆ తర్వాత, జస్ప్రీత్ బుమ్రా ఆరో బంతికి చేసిన పని సోషల్ మీడియాలో సంచలనం సృష్టించింది.ప్రస్తుతం కెప్టెన్ రోహిత్ శర్మ వద్ద జస్ప్రీత్ బుమ్రా అత్యంత ప్రాణాంతకమైన ఆయుధంగా మారాడు. ఈ శక్తివంతమైన బౌలర్ అంతర్జాతీయ క్రికెట్‌లో 399 వికెట్లు పడగొట్టాడు. ఈ మ్యాచ్ విన్నింగ్ బౌలర్ ఉండటంతో టీమ్ ఇండియా బలం రెట్టింపయింది. జస్ప్రీత్ బుమ్రాతో పోటీపడే బౌలర్ ప్రపంచంలోనే లేడు. ఫాస్ట్ బాల్, ప్రమాదకరమైన బౌన్సర్లు, పిన్–బ్రేకింగ్ యార్కర్లు జస్ప్రీత్ బుమ్రా బౌలింగ్‌లో అతిపెద్ద ఆయుధాలు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న బ్యాట్స్‌మెన్‌లు జస్ప్రీత్ బుమ్రాను చూస్తే కచ్చితంగా భయపడుతుంటారు. జస్ప్రీత్ బుమ్రా ఇతర ఫాస్ట్ బౌలర్ల కంటే ఒక అడుగు ముందున్నాడు.


# తొలి ఇన్నింగ్స్‌లో 149 పరుగులకే బంగ్లాదేశ్ ఆలౌట్

## - టీమిండియాకు 227 పరుగుల ఆధిక్యం

## -రెండో రోజు ముగిసిన ఆట

బంగ్లాదేశ్‌తో చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియంలో జరుగుతున్న తొలి టెస్టు మ్యాచ్‌లో రెండో రోజు ఆట ముగిసింది. రెండో రోజు ఆట ముగిసే సమయానికి భారత్ రెండో ఇన్నింగ్స్‌లో 23 ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి 81 పరుగులు చేసింది. క్రీజులో శుభ్‌మన్ గిల్ (33లి), రిషబ్ పంత్ (12లి) ఉన్నారు. భారత్ 308 పరుగుల ఆధిక్యంలో ఉంది. రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్‌కు దిగిన భారత్ ఆరంభంలోనే రెండు వికెట్లు కోల్పోయింది. యశస్వీ జైస్వాల్ (10), రోహిత్ శర్మ (5) పరుగులకే ఔటయ్యారు. ఆ తర్వాత విరాట్ కోహ్లీ (17) పరుగులు చేసి పెవిలియన్ బాట పట్టాడు. బంగ్లాదేశ్ బౌలర్లలో నహీద్ రానా, టస్కిన్ అహ్మద్, మెహిదీ హసన్ మిరాజ్ తలో వికెట్ పడగొట్టారు.భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 376 పరుగులు చేసింది. కాగా.. బంగ్లాదేశ్ తొలి ఇన్నింగ్స్‌లో 149 పరుగులకే ఆలౌటై ంది. దీంతో టీమిండియా 227 పరుగుల ఆధిక్యం లభించింది. ప్రస్తుతం భారత్ మొత్తం ఆధిక్యం 308 పరుగులు ఉంది. ఇంకా.. ఆటకు మూడు రోజుల సమ యం ఉంది. భారత్ తొలి ఇన్నింగ్స్‌లో అశ్విన్ (113) సెంచరీతో చెలరేగాడు. రవీంద్ర జడేజా (86) పరుగులు చేశాడు. ఓపెనర్ యశస్వీ జైస్వాల్ (56) అర్ధశతకంతో రాణించాడు. రిషబ్ పంత్ (39) పరుగులు చేసి భారత్ ఆధిక్యాన్ని పెంచారు. అలాగే.. బౌలర్లలో బుమ్రా చెలరేగాడు. బంగ్లా ఆటగాళ్లకు చుక్కలు చూపించాడు. తన అద్భుత బౌలింగ్ తో 4 వికెట్లు పడగొట్టి స్కోరును కట్టడి చేశాడు.



# నిప్పులు చెరిగిన ఆకిబ్ ఖాన్

ఒకవైపు టీమిండియా స్టార్ బౌలర్లు జస్ప్రీత్ బుమ్రా, మొహమ్మద్ సిరాజ్, ఆకాశ్ దీప్.. బంగ్లాదేశ్ పని పడుతుంటే.. మరోవైపు భారత యువ బౌలర్లు ప్రతిష్టాత్మక దేశవాళి టోర్నీ దులీప్ ట్రోఫీలో దుమ్మురేపుతున్నారు. ముఖ్యంగా ఆకిబ్ ఖాన్ అనే కుర్రాడు నిప్పులు చెరుగుతున్నాడు. అతని పదునైన పేస్ చూస్తుంటే.. వామ్మో ఇతనెవరో బుమ్రాకు తమ్ముడిలా ఉన్నాడే అని అనిపిస్తోందంటూ క్రికెట్ అభిమానులు మెచ్చుకుంటున్నారు. దులీప్ ట్రోఫీలో భాగంగా.. అనంతపురంలోని రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ స్టేడియంలో ఇండియా–ఏ, ఇండియా–సీ మధ్య జరుగుతున్న మ్యాచ్‌లో ఇండియా–ఏ తరఫున ఆడుతున్న ఆకిబ్ ఖాన్ సూపర్ బౌలింగ్‌తో అదరగొడుతున్నాడు. 20 ఏళ్ల ఈ కుర్రాడు ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందినవాడు. ఇండియా–సీ ఫస్ట్ ఇన్నింగ్స్ సమయంలో ఇన్నింగ్స్ 8వ ఓవర్ తొలి బంతికే రుతురాజ్ గైక్వాడ్‌ను అవుట్ చేశాడు ఆకిబ్ ఖాన్. వికెట్ కీపర్‌కు క్యాచ్ ఇచ్చిన గైక్వాడ్ అవుట్ అయ్యాడు. నెక్ట్స్ బాల్‌కే రజత్ పాటిదార్‌ను క్లీన్ బౌల్డ్ చేశాడు ఆకిబ్ ఖాన్. అతని బాల్ వేగానికి వికెట్ గాల్లోకి ఎగిరిపడింది. ఆ డెలవరీకి రజత్ పాటిదార్ ఖంగుతిన్నాడు. ఆ బాల్‌ను ఆడలేక నేలపై కూర్చుండిపోయాడు. పాటిదార్ క్లీన్ బౌల్డ్ అయిన విధానం ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అబ్బ ఏం తీశాడు రా బాబు వికెట్ అంటూ క్రికెట్ ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు. ఇక మ్యాచ్ విషయానికి వస్తే.. గురువారం ప్రారంభమైన మ్యాచ్‌లో ఇండియా–ఏ జట్టు తొలుత బ్యాటింగ్ చేసి.. 297 పరుగులకే ఆలౌట్ అయింది. రావత్ 124 పరుగులతో అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. అలాగే ములాని 44, ఆవేష్ ఖాన్ 51 పరుగులు చేసి రాణించాడు. ఇండియా–సీ బౌలర్లలో కంబోజ్ 3, వైశాఖ్ 4, యాదవ్ 2 వికెట్లతో రాణించాడు. ఇక తొలి ఇన్నింగ్స్‌కు దిగిన ఇండియా–సీ జట్టు 23 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 85 పరుగులు చేసి బ్యాటింగ్ చేస్తోంది. కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ 17, సాయి సుదర్శన్ 17, పాటిదార్ 0, ఇషాన్ కిషన్ 5 పరుగులు చేసి అవుట్ అయ్యారు. బాబా ఇంద్రజిత్ 17, అభిషేక్ పొరెల్ 28 పరుగులతో క్రీజ్‌లో ఉన్నారు.


GS9TV తెలుగు
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేల్చుదాం..
తెలుగు దినపత్రిక
విలేకరులు కావలెను
అతి కొద్ది కాలంలోనే ప్రజలకు ప్రజాప్రతినిధులకూ వారధి గా ప్రదర్శింపబడుతున్న
GS9TV కేబుల్ ఛానల్, తెలంగాణ వీణ తెలుగు దినపత్రికకు
అన్ని జిల్లాల నుండి విలేకరులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి.
సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు
8328209811
9703024024

# అక్కినేని దంపతులది ఆదర్శ దాంపత్యం

### - ఒకరంటే ఒకరికి ప్రాణంగా సాగిన జీవితం

అక్కినేని, అర్ణపూర్ణ దంపతులది ఆదర్శ జీవితం. ఒకరంటే ఒకరికి ప్రాణం. జీవితాంతం అలానే గడిపిన ఆదర్శ దంపతులు వారు అని చెప్పవచ్చు . చలనచిత్ర పరిశ్రమ అంటే ఒక మాయా ప్రపంచం. అందుకే సినిమా వాళ్లకు పెళ్లి సంబంధాలంటే భయపడేవాళ్లు ఎక్కువే. అయినప్పటికీ 'బాలరాజు'గా అప్పటికే ప్రేక్షకుల హృదయాల్ని కొల్లగొట్టిన అక్కినేని నాగేశ్వరరావునే పెళ్లాడతానని భీష్మించిన అన్నపూర్ణ మరీ పెళ్లాడింది . 1949 ఫిబ్రవరిలో ఆమెను పెళ్లాడింది మొదలు 2011 డిసెంబర్‌లో ఆమె మరణించేంత వరకూ తన హృదయంలో ఆమెను దాచుకున్నారు అక్కినేని. దాదాపు డెబ్భై మంది నాయికల సరసన ఆయన నటించారు. వాళ్లలో కొంతమందితో సంబంధాలు అంటగట్టి అన్నపూర్ణ మనసులో ఆయనపై విష బీజాలు నటడానికి ప్రయత్నించి విఫలమయ్యారు. ఎంతటి అగ్ర నటుడైనా ఆయన బాధ్యత కలిగిన గృహస్థుడు. ప్రేమానురాగాలు పంచే ఆదర్శవంతుడైన భర్త. షూటింగ్ నుంచి వచ్చాక సాధారణ గృహస్థుగా మారిపోయే ఆయన అన్నపూర్ణతో ఎన్నో విషయాలు చర్చించేవారు. ఆమె చెప్పే విషయాలను శ్రద్ధగా ఆలకించేవారు. మేం ఒకరి అభిరుచుల్ని మరొకరం గౌరవించుకుంటాం. ఆత్మీయులుగా, స్నేహితులుగా కలిసిపోతాం అని ఒక సందర్భంలో అన్నపూర్ణ చెప్పారు. ఆమె కోసం, పిల్లల కోసం, వారితో ఆనందంగా గడపడం కోసం విధిగా ఏడాదికి ఒక నెల రోజులు పూర్తిగా కేటాయించేవారు అక్కినేని. ఆమె పేరిట అన్నపూర్ణ స్టూడియోస్ స్థాపించి అక్కడ షూటింగ్‌లు చేసుకోవడానికి ఫ్లోర్‌లు నిర్మించడమే కాకుండా, డబ్బింగ్, రికార్డింగ్ థియేటర్లనూ నెలకొల్పారు. అదే పేరుతో బేనర్‌ను ఏర్పాటుచేసి ఎన్నో చిత్రాలు నిర్మించారు అక్కినేని.వృద్ధాప్యం కారణంగా అన్నపూర్ణ ఆరోగ్యం దెబ్బతిన్నాక నాగేశ్వరరావు సినిమాలు తగ్గించుకున్నారు. అన్నపూర్ణతో



గడిపేందుకు ఎక్కువ కాలం వెచ్చించేవారు. ఆమెను చూసుకోవడం కోసం ఆయన ఐదేళ్ల పాటు సినిమాలకు దూరంగా ఉన్నారు. ఏదైనా కార్యక్రమంలో పాల్గొనాల్సి వచ్చినా ఒకట్రెండు గంటల కంటే ఎక్కువ సేపు వెచ్చించేవారు కాదు. ఒకవేళ ఎప్పుడైనా కాస్తంత ఎక్కువ సేపు బయట గడపాల్సి వస్తే ఇంటికి వెళ్లేదాకా ఆయన మనసు మనసులో ఉండేది కాదు. అందుకే ఒకసారి ఎంతో అరుదైన అదృష్టాన్ని వారి అర్ధాంగిగా పొందగలిగాను. మానసికంగా ఎంతో ఎదగగలిగాను. ఆదర్శ గృహస్థ ధర్మాల గురించి ఆయన్నుంచే ఎవరైనా నేర్చుకోవచ్చంటాను. ఎన్ని సార్లయినా చెబుతాను నాకు స్నేహితుడు, గురువు, దైవం అన్నీ ఆయనే అని సగర్వంగా చెప్పారు అన్నపూర్ణ. ఆవిడ పోయిన రెండేళ్లకే ఆమెను వెతుక్కుంటూ తనూ వెళ్లిపోయారు నాగేశ్వరరావు.

# ఓటిటిలోకి వచ్చేసిన మారుతీనగర్ సుబ్రమణ్యం


రావు రమేశ్ ప్రధాన పాత్రలో రూపొందిన 'మారుతీనగర్ సుబ్రమణ్యం' సినిమా నెల రోజుల్లోపే డిజిటల్ స్ట్రీమింగ్‌కు వచ్చేసింది. ఇంద్రజ , అంకిత్ కొయ్య, రమ్య పసుపులేటి, హర్షవర్ధన్, అన్నపూర్ణమ్మ, ప్రవీణ్, అజయ్ ఇతర పాత్రల్లో నటించగా లక్షణ్ కార్య దర్శకత్వం వహించాడు. ప్రముఖ క్రియేటివ్ దర్శకుడు సుకుమార్ భార్య తబిత ఈ చిత్రానికి సమర్పకురాలిగా వ్యవహరించింది. ఆగస్టు 23న థియేటర్లలోకి వచ్చిన ఈ మూవీ అద్భుతమైన టాక్‌తో మంచి విజయం సాధించింది. కథ విషయానికి వస్తే.. మారుతీనగర్‌లో నివసించే ఓ నిరుద్యోగి సుబ్రమణ్యం (రావు రమేష్). చాలా ప్రభుత్వాలకు ప్రయత్నించినా ఏది రాదు. చివరకు టీచర్ జాబ్ వచ్చినప్పటికీ అది కాస్త కోర్టులో ఉండడంతో 25 సంవత్సరాలు ఏ పనీ లేకుండా భార్య కళారాణి (ఇంద్రజ) జీతం మీద ఆధార పడుతుంటాడు. అలాంటిది సడన్‌గా ఓ రోజు అనుకోకుండా సుబ్రమణ్యం అకౌంట్‌లో రూ.10 లక్షల డబ్బు జమ కావడంతో ఎగిరి గంతేస్తారు. తొందరలో తమ జల్సాల కోసం తండ్రీ కొడుకులిద్దరు ఆ డబ్బును ఖర్చు చేస్తారు. ఈ క్రమంలో అసలు విషయం తెలిసి ఏం చేశారు, ఇంతకీ ఆ డబ్బు ఎవరిది? వారి అకౌంట్‌లో ఎందుకు పడింది, అర్జున్, కాంచనల ప్రేమ విజయవంతం అయిందా ? సుబ్రమణ్యం ప్రభుత్వ ఉద్యోగం పరిస్థితి ఏమైందన్నదే కథ.




# దేవర ప్రత్యేక షోలకు అనుమతి ?

### - త్వరలోనే వెలువడనున్న ప్రకటన

ఎన్టీఆర్ కథానాయకుడిగా కొరటాల శివ దర్శకత్వంలో రూపొందుతున్న యాక్షన్ థ్రిల్లర్ 'దేవర'. జాన్వీకపూర్ కథానాయిక. రెండు భాగాలుగా ప్రేక్షకుల ముందుకురానున్న ఈ మూవీ 'దేవర: పార్ట్-1' సెప్టెంబరు 27న విడుదలకు సిద్ధమైంది. ఈ క్రమంలో తెలంగాణ ప్రభుత్వం ఎన్టీఆర్ అభిమానులకు శుభవార్త చెప్పబోతోంది. 'దేవర' స్పెషల్ షోలకు అనుమతి ఇచ్చినట్లు సమాచా రం. అగ్ర కథానాయకుల సినిమాల విడుదల సమయంలో ప్రీమియర్ షోలను ప్రదర్శిస్తుంటారు. అంతేకాదు, మొదటివారం టికెట్ ధరలపెంపునకు ప్రభుత్వం అనుమతి ఇస్తుంది. 'దేవర' చిత్ర బృందం తెలంగాణ ప్రభుత్వాన్ని కలిసి స్పెషల్ షోలు, టికెట్‌ధరల పెంపునకు అనుమతివ్వాలని కోరగా, అందుకు సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. ఇందుకు సంబంధించిన ప్రభుత్వం జీవోను విడుదల చేయనున్నారు. తొలిరోజు అర్ధరాత్రి 1గంట షోకు అనుమతివ్వడం తో పాటు, రోజూ ఆరు ఆటలను 14 రోజుల పాటు ప్రదర్శించేందుకు కూడా ఓకే చెప్పారట. సింగిల్ స్క్రీన్ థియేటర్స్‌లో రూ.50, మల్టీప్లెక్స్‌ల్లో రూ.100 పెంపునకు అనుమతి కూడా ఇచ్చినట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలోనే వెలువడనుంది.














Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med
Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written